# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : ఆదివారం, 12 మే 2024

సంపుటి: 14, సంచిక: 37, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై మలి సంతకం

**నంద్యాల ప్రజాగళం ప్రచార సభలో చంద్రబాబు**



**నంద్యాల మే11 (నిఘా న్యూస్):** ఉద్యోగాలు కావాలంటే కూటమిని గెలిపించాలని తెదేపా అధినేత చంద్రబాబు పిలుపునిచ్చారు. నంద్యాలలో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడా రు. అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ, రెండో సంతకం ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపైనే చేస్తాం. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం అన్నారు. పింఛన్ తీసుకొచ్చిందే తెదేపా. రూ.200 పింఛన్‌ను రూ.2 వేలు చేశాం. దీన్ని రూ.4 వేలకు పెంచి ఏప్రిల్ *మిగతా2లో..*

## దేశంలో మార్పు... తెలంగాణ నుండే మొదలైంది

**కామారెడ్డి రోడ్ షోలో ప్రియాంక గాంధీ**



**కామారెడ్డి మే 11 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో చేపట్టిన భారీ రోడ్ షోలో *మిగతా2లో..*

# మోడీని ఏనాడు... ప్రశ్నించని జగన్



**వైఎస్ పాదయాత్రల స్ఫూర్తితోనే జోడోయాత్ర**



నా చెల్లెలు షర్మిలను పార్లమెంటుకు పంపండి

- భారత రాజ్యాంగాన్ని ప్రపంచంలో ఎవ్వరు మార్చలేరు
- ప్రత్యేక హెూదాను బిజెపికి తాకట్టు పెట్టిన జగన్
- కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రత్యేకహెూదా
- పోలవరం,కడప స్టీల్ ఫ్యాక్టరీ పూర్తి చేస్తాం
- విభజన హామీలను త్వరలో పూర్తి చేస్తాం
- రాజశేఖర్ రెడ్డిని చూస్తూ పెరిగాను, పేదల కష్టాలు తెలుసుకున్నాను

**కడప ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ వెల్లడి**

**కడప మే 11(నిఘా న్యూస్):** కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏపీకి తాము హామీ ఇచ్చిన విధంగా ప్రత్యేక హెూదా ఇస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. విభజన హామీల అమలుకు కాంగ్రెస్ కట్టుబడ ఇపనిచేస్తుందని అన్నారు. కడప బహిరంగ సభలో మాట్లాడిన రాహుల్.. బీజేపీ బీ టీం చంద్రబాబు, పవన్, జగన్ బీజేపీ బీ టీం అని విమర్శించారు. జగన్ ఏనాడు కేంద్రాన్ని ఏ విషయంలోనూ ప్రశ్నించలేదన్నారు. ఈ పదేళ్లలో ఏపీకి ప్రత్యేక హెూదా ఎందుకు రాలేదని ప్రశ్నించారు. పోలవరం ఎందుకు *మిగతా2లో..*







# తెలుగు రాష్ట్రాల్లో... మైకులు బంద్

**రెండు రోజులు మందు దుకాణాలు బంద్**

- ప్రచారంలో హెూరెత్తించిన రాహుల్, ప్రియాంక, నడ్డా, అమిత్ షా
- తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు పోలింగ్
- ఎపిలో 175 అసెంబ్లీ, 25 పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు

*న్యూఢిల్లీ,మే11(నిఘా న్యూస్):* దేశ వ్యాప్తంగా నాలుగోదశ లోక్‌సభ ఎన్నికల ప్రచారం ముగిసింది. తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలో కూడా మైకులు మూగబోయాయి. చివరి రోజున ప్రచారాలతో హెూరెత్తించారు. చివరి రోజు అమిత్ షా, నడ్డా, రాహుల గాంధీ,ప్రియాంకలు ప్రచారంతో మోరెత్తించారు. జగన్, చంద్రబాబు పవన్ కళ్యాణ్‌లు కూడా ప్రచారంలో దూసుకుపోయారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా మూడు దశల్లో 285 లోక్‌సభ సెగ్మెంట్లలో పోలింగ్ పూర్తయ్యింది. మే13 సోమవారం రోజున నాలుగో విడతలో 10 రాష్ట్రాల్లోని *మిగతా2లో..*

## వంగా గీతను గెలిపిస్తే డిప్యూటిని చేస్తా

- పవన్ గెలిస్తే హైదరాబాద్‌లోనే మకాం
- పిఠాపురం సభలో సిఎం జగన్
- కొంగు సాచి అడుగుతున్నా ఒక్క అవకాశం ఇవ్వండి : వంగా గీత



*కాకినాడ మే 11(నిఘా న్యూస్):* వంగా గీతను గెలిపిస్తే డిప్యూటీ సీఎం చేస్తానని సిఎం జగన్ అన్నారు. గీతను గెలిపిస్తే పిఠాపురంలోనే ఉంటూ ప్రజలకు *మిగతా2లో..*

## వైసీపీని ఓడించండి

- కడపపలో షర్మిలనే గెలిపించండి
- అమెరికా నుండి విజయమ్మ వీడియో సందేశం
- జగన్‌కు షాక్ ఇచ్చిన తల్లి విజయమ్మ



*కడప మే 11(నిఘా న్యూస్):* ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు ముందు సీఎం, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆయన తల్లి విజయమ్మ *మిగతా2లో..*

## ఉగ్రవాదులను ఏరి పారేశాం

**రామ మందిరం నిర్మించి చూపించాం**

- కాంగ్రెస్‌ను, ఎంఐఎంను అడ్డుకునే శక్తి బిజెపికే ఉంది
- కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఫైర్

**వికారాబాద్ మే 11 (నిఘా న్యూస్):** ఉగ్రవాదులను ఏరి పారేశామని, ఉగ్రవాదుల ఆటలు ఇండియాలో సాగవని కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వెల్లడించారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిజెపి జన సభా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా హాజరై సభను ఉద్దేశించి మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం విషయంలో గత కాంగ్రెస్ ప్రభుత్వం 70 ఏళ్లు పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. నరేంద్ర మోడీ రెండోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత రామ మందిరం నిర్మాణం చేయడం సంతోషకరమైన విషయమని నరేంద్ర మోడీ సేవలను కొనియాడారు *మిగతా2లో..*





## కాంగ్రెస్ తప్పులను... సరిదిద్దు కుంటాం

**రాహుల్ లక్నోలో చేసిన వ్యాఖ్యలపై సర్వత్రా చర్చ**

*లక్నో మే11(నిఘా న్యూస్):* కాంగ్రెస్ కొన్ని తప్పులు చేసిందని, వాటిని సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉందని రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ ఎన్నికలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన చేసిన వ్యాఖ్యలు *మిగతా2లో..*

## కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా దక్కదు

**ఒడిషాలో డబుల్ ఇంజిన్ సర్కార్ : ప్రధాని మోడీ**



**భువనేశ్వర్ మే 11(నిఘా న్యూస్):** వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హెూదా కూడా దక్కదని ప్రధాని మోడీ ఘాటుగా విమర్శించారు. భారతీయ జనతా పార్టీ తొలిసారి ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు సాధించి డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మే ఒడిశాలో కీలకమైన *మిగతా2లో..*

## పదేళ్లలో తెలంగాణకు... తొమ్మిది లక్షల కోట్లు

- ఆరు గ్యారెంటీలు 420 హామీలపై విసుర్లు
- తెలంగాణకు ఏమీ ఇవ్వలేదని అబద్దాల ప్రచారంపై ఆగ్రహం
- రేవంత్ రెడ్డికి లేఖ రాసిన కిషన్ రెడ్డి



*హైదరాబాద్ మే 11(నిఘా న్యూస్)* కేంద్రమంత్రి, భారతీయ జనతా పార్టీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డికి మరో లేఖ రాశారు. లోక్‌సభ పోలింగ్ కు ముందు శనివారం లేఖ రాసిన కిషన్ రెడ్డి.. పలు విషయాలను ప్రస్తావించారు. ఆరు గ్యారెంటీలు 420 హామీలు అంటూనే కేంద్రం తెలంగాణకు ఏం ఇవ్వలేదని చెప్పడం కరెక్ట్ కాదంటూ పేర్కొన్నారు. 'కొద్దిరోజుల క్రితం జాతీయ *మిగతా2లో..*

## వాస్తవాలు తెలియకుండా... మీడియాను మానేజ్ చేస్తున్న మోడీ

**భాజపా పాలిత రాష్ట్రాల్లో పేదలను ఆదుకునే పథకాలుండవు**

- తాండూరు సభలో ప్రియాంక మండిపాటు
- పార్లమెంట్‌లో కాంగ్రెస్ బలం పెరగాలన్న సిఎం రేవంత్



**తాండూరు మే 11(నిఘా న్యూస్):** రాజ్యాంగాన్ని పూర్తిగా తొలగించాలని దేశంలో ప్రయత్నం జరుగుతోందని కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ ఆరోపించారు. భాజపా పాలిత రాష్ట్రాల్లో పేదలను ఆదుకునే పథకాలేవీ ఉండవని చెప్పారు. రైతుల, నిరుపేదలు, మహిళల కోసం ఆ ప్రభుత్వం ఏవిరీ చేయదన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో గ్యాస్ సిలిండర్ రూ.1200 ఉందని, తెలంగాణలో రూ.500కే ఇస్తున్నామని గుర్తు చేశారు. వికారాబాద్ *మిగతా2లో..*

## మోడీకి ... 75 ఏళ్లు వచ్చినా ఆయనే ప్రధాని

- ఓవైసీ చేతుల్లోనే తెలంగాణ ప్రభుత్వ స్టీరింగ్
- ఐదేళ్లలో తెలంగాణకు లక్షల కోట్ల నిధులు
- తెలంగాణలో 10 ఎంపీ సీట్లు గెలుస్తున్నాం
- మీడియా సమావేశంలో అమిత్ షా

*హైదరాబాద్ మే11 (నిఘా న్యూస్):* మిగులు బడ్జెట్ రాష్ట్రం తెలంగాణ ఇప్పుడు అప్పులపాలయ్యిందని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా విమర్శించారు. గతంలో భారాస అప్పులు చేసినట్లే కాంగ్రెస్ కూడా చేస్తోందని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పదేళ్లలో తెలంగాణకు రూ.లక్షల కోట్ల నిధులు ఇచ్చామని చెప్పారు. మరోసారి కేంద్రంలో భాజపా అధికారంలోకి రావడం ఖాయం. తెలంగాణలో *మిగతా2లో..*



## మోడీని ఏనాడు... ప్రశ్నించని జగన్

(మొదటిపేజీ తరువాయి)

పూర్తి కాలేదన్నారు. కేంద్రంలోకి అధికారంలోకి రాగానే కడప స్టీల్ ఫ్యాక్టరీ, పోలవరం పూర్తి చేస్తామని చెప్పారు. ప్రతి ఏడాది మహిళలకు లక్ష రూపాయలు ఇస్తామన్నారు. రైతురుణమాఫీ,రైతులకు కనీస మద్దతు , 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు,ఉపాధి కూలీ రూ.400 కు పెంచుతామని హామీ ఇచ్చారు. అంగన్ వాడీల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పారు. సీబీఐ చార్జ్ షీట్ లో వైఎస్సార్ పేరును కాంగ్రెస్ చేర్చలేదన్నారు. హస్తం, వైఎస్సార్ ఒక్కటేనన్నారు. కాంగ్రెస్, వైఎస్సార్ ఆలోచనలకు వ్యతిరేకంగా పనిచేయ బోదన్నారు. రాజశేఖర్ యాత్ర స్ఫూర్తితోనే తాను యాత్ర చేశానని చెప్పారు. తన తండ్రికి వైఎస్సార్ మంచి స్నేహితుడు. రాజశేఖర్ రెడ్డిని చూస్తూ పెరిగిన, పాదయాత్రతో పేదల కష్టాలను చూశా. పాదయాత్రలో పేదలకు దగ్గరయ్యా. రాజశేఖర్ రెడ్డి పాలన దేశానికే ఆదర్శం. ఉమ్మడి ఏపీలో వైఎస్సార్ సేవలు మరువలేమన్నారు. మోదీ రాజ్యాంగాన్ని నాశనం చేయాలని చూస్తుందని రాహుల్ విమర్శించారు. పేదలకు హక్కులు లభించేది రాజ్యాంగం వల్లేనని చెప్పారు. భారత రాజ్యాంగాన్ని మోదీ కాదు ప్రపంచంలో ఎవరూ మార్చలేరన్నారు. షర్మిల పార్లమెంట్ లో ఉండాలి. షర్మిల నా చెల్లెలు, లోక్ సభకు పంపించాలి. ఏపీ ప్రజల ఆలోచనను ఢిల్లీ పార్లమెంట్ లో వినిపిస్తుంది. షర్మిలను సీబీఐ, ఈడీ ఏం చెయ్యలేదని చెప్పారు.

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఏపీసీసీ అధ్యక్షురాలు, ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిల శనివారం కడపలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ పాదయాత్ర తన భారత్ జోడో యాత్రకు స్ఫూర్తి అని, పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను.నేరుగా తెలుసుకోవచ్చునని వైఎస్ఆర్ తనతో చెప్పేవారని అన్నారు. తన తండ్రి రాజీవ్‌గాంధీ , వైఎస్ఆర్ సోదరుల్లా ఉండేవారని వ్యాఖ్యానించారు. వైఎస్ఆర్ ఏపీకే కాదు దేశానికే దారి చూపించారని కొనియాడారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై మలి సంతకం

(మొదటిపేజీ తరువాయి)



నుంచే ఇస్తాం అని అన్నారు. దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ అందజేస్తాం. మన భూమి పాసు పుస్తకంపై జగన్ ఫొటో ఎందుకు దానిపై రాజముద్ర ఉండాలి.. సైకో ఫొటో కాదుని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ ఆఫీసర్ అనే వ్యక్తిని జగన్ పెడుతున్నారు. మనకు ఏ సమస్య ఉన్నా ఆ అధికారి వద్దకే వెళ్లాలి. మీరీ భూమి మీరీరు అమ్ముకోవడానికి వీల్లేకుండా చేస్తున్నారు. మీరీ భూమి పోతే నేరుగా హైకోర్టుకు వెళ్లాలి. వైకాపా ప్రభుత్వం ఇంటి వద్ద పింఛన్ ఇవ్వకుండా శవ రాజకీయాలు చేస్తోందని చంద్రబాబు విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నంద్యాలలో నిర్వహించిన ప్రజాగళం సభలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ఇందులో నంద్యా ఎమమెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ కూడా పాల్గొన్నారు. నంద్యాలకు రాగానే నాకు సెప్టెంబర్ 9వ తేదీ గుర్తుకు వస్తోంది. 'విశాఖపట్నంలో ప్రమాణ స్వీకారం చేస్తాడంట ఇడుపులపాయలో మీరీ నాన్న సమాధి వద్ద చేయ్%-% అంటూ కామెంట్స్ చేశారు. ఈ ఎన్నికల్లో రాయలసీమలో రివర్స్‌లో 52 సీట్లలో 49 సీట్లు గెలిపించాలని కోరారు. 'జే బ్రాండ్ రద్దు చేస్తా. మీరీ ఆరోగ్యం కాపాడతా.. ధరల నియంత్రణ చేస్తా. కరెంటు కొరత ఉండదు. విద్యుత్ బిల్లులు పెంచం. ఇసుక మద్యం మాఫియాలను మరిచిపోయి ఫ్యాన్‌ను గెలిపిస్తే. మీరీ ప్రాంతానికి గొడ్డలి వస్తుంది. చెల్లెలు చీర పుట్టుక గురించి మాట్లాడే వాడు మనిషేనా తల్లి శీలాన్ని రాజకీయాలకు వాడుకునే వాళ్ళని ఏమనాలి' అంటూ టీడీపీ చీఫ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వైసీపీని ఓడించండి

(మొదటిపేజీ తరువాయి)

షాక్ ఇచ్చారు. ' వైఎస్ రాజశేఖర్ రెడ్డిని అభిమానించే వారికి, ప్రేమించే వారికి నా హృదయ పూర్వక నమస్కారాలు. కడప ప్రజలకు నా విన్నపం. వైఎస్సార్ బిడ్డ షర్మిలమ్మ ఎంపీగా పోటీ చేస్తోంది. వైఎస్సార్ బిడ్డను గెలిపించి పార్లమెంట్‌కి పంపాలని మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను అంటూ విజయమ్మ వీడియో విడుదల చేశారు. దీంతో కూతురు షర్మిలకు మద్దతు ప్రకటించడం వైఎస్ జగన్‌కు విజయమ్మ బిగ్ షాకిచ్చినట్టు అయ్యింది. అవినాశ్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డిలకు వ్యతిరేకంగా వైయస్ విజయమ్మ వీడియో విడుదల చేయడంపై రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కన్న తల్లే జగన్‌ను నమ్మడం లేదంటూ సోషల్ మీరీడియాలో ట్రోల్స్ కనిపిస్తున్నాయి.

పోలింగ్ సమయం దగ్గర పడుతున్న వేళ ఏపీ సీఎం జగన్ తల్లి వైఎస్ విజయమ్మ కీలక ప్రకటన చేశారు. కడప కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి షర్మిలకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. 'కడప ప్రజలకు నా విన్నపం. వైఎస్సార్‌ను అభిమానించే, ప్రేమించే వారికి నా హృదయ పూర్వక నమస్కారాలు. వైఎస్సార్ బిడ్డ షర్మిలమ్మ ఎంపీగా పోటీ చేస్తోంది. కడప జిల్లా ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించండి. ఆమెను గెలిపించి పార్లమెంటుకు పంపాలని మిమ్మల్ని ప్రార్థిస్తున్నా' అని విజ్ఞప్తి చేశారు. మరి కొన్ని గంటల్లో పోలింగ్ జరగనుండగా విజయమ్మ ప్రకటన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆమె ఈమేరకు వీడియో సందేశం విడుదల చేశారు.

## దేశంలో మార్పు... తెలంగాణ నుండే మొదలైంది

(మొదటిపేజీ తరువాయి)

పాల్గొన్న ఎఐసిసి అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఎఐసిసి పరిశీలకురాలు దీపాదాస్ మున్షి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ గెలవాలి. అప్పుడే పేదలకు మేలు జరుగుతుంది.కాంగ్రెస్ వస్తే ప్రతి మహిళ అకౌంట్లో లక్ష రూపాయలు వేస్తాం రైతులపై జిఎస్టీ ఎత్తివేస్తాం డిగ్రీ చదివిన విద్యార్థులకు లక్ష రూపాయలు వచ్చేలా ఉద్యోగం కల్పిస్తాం ఉపాధి కూలీలకు మినిమం 400 కూలి గిట్టుబాటు కల్పిస్తాం ప్రధాని మోడీ పదేళ్ళలో ప్రజలకు చేసిందేమీ లేదు దేశ సంపదను పారిశ్రామిక వేత్తలకు కట్టబెట్టారు. 16 లక్షల కోట్లు మోడీ మిత్రవర్గానికి మాఫీ చేశారు రైతాంగానికి మాత్రం మోడీ మొండిచేయి చూపారు. ఈ దేశం ప్రేమ, అహింస, సత్యంపై ఆధారపడి ఉంది దేశ ప్రజలు అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉంటే బీజేపీ వారి మధ్య కోట్లాట పెడుతుంది తెలంగాణ నుంచి మార్పు మొదలైంది. ఇక బీజేపీ పని ఖతమే దేశంలో ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి అంటే కాంగ్రెస్ గెలవాలి అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రద్దు చేసి రిజర్వేషన్లు తొలగించేందుకే మోడీ 400 సీట్లు అడుగుతున్నాడు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు 150 రోజులు 4 వేల కిలోమీటర్లు దళిత, గిరిజనులు, బలహీన వర్గాలకు రాజ్యాంగాన్ని రక్షించడం కోసం రాహుల్ గాంధీ పాదయాత్ర చేపట్టారు. ఈడీ, సిబిఐ, ఐటీ, ఢిల్లీ పోలీస్, అంబానీ, ఆధాని మోడీ పరివార్ సోనియాగాంధీ, ప్రియాంక గాంధీ, రాష్ట్ర నాయకులం, కార్యకర్తలు రాహుల్ గాంధీ పరివార్ అని గుర్తు చేశారు. ఈ ఎన్నికలు మోడీ పరివార్ రాహుల్ పరివార్ మధ్య జరుగుతున్నాయి కామారెడ్డిలో సురేష్ షెట్కార్ కు లక్ష మెజారిటీతో గెలిపించాలని అన్నారు.

## ఉగ్రవాదులను ఏరి పారేశాం

(మొదటిపేజీ తరువాయి)



వికారాబాద్‌కు బుల్లెట్ రైల్వే స్టేషన్ రానుందని దీంతో వికారాబాద్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదులను ఏరి పారేయడానికి చేతకాలేదని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వంతోనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రజలకు భరోసా కల్పించారు. దేశంలో బిజెపి గాలివీస్తుందని, బిజెపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని ప్రజలకు విశ్వాసం కల్పించారు. కావున ఈనెల 13వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి ఎంపీ అభ్యర్థి అయిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి అత్యధిక ఓట్లతో గెలిపించాలని ప్రజలతో కోరారు.

### వాస్తవాలు తెలియకుండా...

# మీడియాను మానేజ్ చేస్తున్న మోడీ

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా తాండూరులో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ప్రియాంక ప్రసంగించారు. రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. భాజపా పాలనలో పేదలపై వేసే పన్నులు నిరంతరం పెరుగుతూనే ఉంటాయి. పేద రైతులు రూ.50 వేలు, రూ.లక్ష రుణాలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. వారికి రుణమాఫీ చేసేందుకు భాజపా సర్కార్ అంగీకరించదు. కానీ, బడా వ్యాపారులకు మాత్రం భాజపా సర్కార్ రూ.16 లక్షల కోట్లు మాఫీ చేసింది. కీలకమైన సంస్థలను తమ చెప్పుచేతల్లో పెట్టుకొని ఆడిస్తోంది. ప్రజలు ఎలా బతుకుతున్నారో తెలుసుకునే ప్రయత్నాన్ని మోదీ ఎప్పుడూ చేయరు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రం వచ్చి ధర్మం అనే నినాదం ఎత్తుకుంటారు. ప్రజల మధ్య మతం చిచ్చు పెట్టి ఓట్లు వేయించుకుంటారు. కాంగ్రెస్‌పై భాజపా నేతలు ఎన్నో అబద్ధాలు చెప్తున్నారు. కాంగ్రెస్ కొందరి ఆస్తులు గుంజుకొని మరో వర్గానికి ఇస్తుందని భాజపా దుష్ప్రచారం చేస్తోందని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మోదీ దానిని రాయలేదు. మన పూర్వీకులు ఎంతో కృషి చేసి భావితరాల కోసం రూపొందించారు. రాజ్యాంగమే మనకు ఎన్నో అవకాశాలు కల్పించింది.



140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేది రాజ్యాంగం మాత్రమే. తెలంగాణ ప్రజలు చైతన్యవంతులని మరోసారి చాటి చెప్పాలి. ఈ

రాష్ట్రానికి భాజపా ఏం చేసిందో అడగాలి. ఈ ప్రాంతం ఎంతో సుభిక్షమైనది. తెలంగాణ ప్రజలు ఎంతో కృషి చేసి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకున్నారు. భాజపా అబద్ధాలు నమ్మి.. మోసపోయేది లేదని చాటి చెప్పాలి' అని ప్రియాంక పిలుపునిచ్చారు. దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నిస్తుందని ప్రియాంకగాంధీ అన్నారు. గడిచిన పదేళ్లలో మోదీ సర్కార్ బడా వ్యాపారుల కోసం మాత్రమే పనిచేసిందన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం మోదీ ప్రభుత్వం ఏనాడు పనిచేయలేదని విమర్శించారు. వాస్తవాలు తెలియకుండా మీరీడియాను మేనేజ్ చేస్తున్నారని ఫైరయ్యారు.

వికారాబాద్ జిల్లా తాండూరులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర సభలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీతో కలిసి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డిని చేపట్టింది కాంగ్రెస్ పార్టీ అని, కానీ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును బీఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఎన్నిసార్లు అడిగినా పాలమూరు ప్రాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ సర్కార్ జాతీయ హోదా ఇవ్వలేదని ఆరోపించారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని ప్రజలను రేవంత్ రెడ్డి కోరారు. పార్లమెంట్ లో మన బలం పెరిగితే ప్రాజెక్టులకు జాతీయ హోదా, తెలంగాణ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. రైల్వే కోచ్, ఐటీఐఆర్ కారిడార్, బయ్యారం ఉక్కు కర్మాగారం అడిగినా కేంద్రం ఇవ్వలేదన్నారు. రైతు భరోసా కింద రూ.7500 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం నిధులు ఇవ్వలేదు, కాలేజీలు ఇవ్వలేదు, ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదని, కేంద్రం తెలంగాణకు కేవలం గాడిద గుడ్డు ఇచ్చిందంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పాలమూరురంగారెడ్డి ఎజాజెక్టుకు జాతీయ హోదా అడిగినా కేంద్రం ఇవ్వలేదని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. కేంద్రం నిర్లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. రంగారెడ్డి అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ గెలవాలని సీఎం అన్నారు. వికారాబాద్ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును బీఆర్ఎస్ పార్టీ పడావు పెట్టిందని విమర్శించారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, రైల్వే కోచ్, ఐటీఐఆర్ కారిడార్ అడిగితే బీజేపీ ఇవ్వలేదని.. బీజేపీ ఇచ్చింది గాడిద గుడ్డు అని విమర్శించారు. రైతు రుణమాఫీ చేసి రైతుల రుణం తీర్చుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా దక్కదు

(మొదటిపేజీ తరువాయి)

లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కాంధమాల్‌లో శనివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ మాట్లాడుతూ, లోక్‌సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్లలో ఎన్డీయే గెలువనుందని, విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడా కాంగ్రెస్‌కు రావని చెప్పారు. 'జూన్ 4న ఎన్డీయేకు 400కు పైగా సీట్లను కట్టబెట్టేందుకు దేశ ప్రజలు స్థిరనిశ్చయంతో ఉన్నారు. కాంగ్రెస్‌కు విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడా రావు. 50 కంటే తక్కువ సీట్లే వారికి వస్తాయి' అని మోదీ అన్నారు. ఒడిశా ప్రజలు తన పట్ల అపారమైన ప్రేమ, మద్దతు కనబరుస్తున్నారని, ప్రజలు తనపీరీద ఉన్న నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా నిస్వార్థ సేవ చేస్తానని ప్రధాని హామీ ఇచ్చారు. 26 ఏళ్ల క్రితం ఈరోజే అటల్ బిహార్ వాజ్‌పేయి ఇక్కడ పోఖ్రాన్ పరీక్ష నిర్వహించారని, అది ప్రపంచంలోని భారతీయులందరికీ గర్వకారణమైందని గుర్తు చేశారు. ప్రపంచానికి భారతదేశ సత్తాను తొలిసారి చాటిన సందర్భమిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం పాకిస్థాన్ దగ్గర కూడా అణుశక్తి ఉందంటూ భారతీయుల మనసుల్లో భయాలు నాటుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ హయాంలో ఉగ్రదాడులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఓటు బ్యాంకు భయాలే అందుకు కారణమని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ బలహీనమైన మైండ్ సెట్ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు దశాబ్దాలుగా బాధితులయ్యారని అన్నారు. 26/11 దాడుల తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు భయాలతో ఎలాంటి దర్యాప్తు జరిపించలేదన్నారు. వికసిత్ భారత్‌లో వికసిత్ ఒడిశా కోసం ప్రజల ఓటు చాలా ముఖ్యమని, మీరీ ఒక్క ఓటుతో ఇక్కడ డబుల్ ఇంజన్



ప్రభుత్వం ఏర్పడుతుందని, కమలం బటన్ నొక్కి బీజేపీ అభ్యర్థి విజయానికి సహకరించాలని మోదీ పిలుపునిచ్చారు. పాకిస్తాన్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయంటూ కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ చేసిన వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. ఇప్పటికే వర్చువల్‌గా చనిపోయిన ఈ వ్యక్తులు. ఇప్పుడు భారతదేశ ఆత్మని కూడా చంపేందుకు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. సొంత దేశ ప్రజలనే భయపెట్టేందుకు కాంగ్రెస్ కొత్త మార్గాల్ని వెతుకుతోందంటూ ఆరోపించారు. పాక్ వద్ద అణ్వాయుధాలు ఉన్నా వాటిని ఉంచుకోవాలా వద్దా అనే దీనస్థితిలో ఆ దేశం ఉందంటూ సెటైర్లు వేశారు. ఒడిశాలోని కంధమాల్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

కాంగ్రెస్ పార్టీ మళ్లీ పదే పదే తన సొంత దేశాన్ని భయపెట్టేందుకు ప్రయత్నిస్తోంది. పాకిస్తాన్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయి కాబట్టి, ఆ దేశాన్ని గౌరవించాలని వాళ్లు చెప్తున్నారు. చచ్చిన శవంలా మారిన ఈ వ్యక్తులు భారతదేశ ఆత్మను సైతం చంపుతున్నారు. పాకిస్తాన్ వద్ద అణ్వాయుధాలు ఉండొచ్చు కానీ, వాటిని ఎలా ఉంచుకోవాలో వారికి తెలియడం లేదు. తమ బాంబులను విక్రయించేందుకు వాళ్లు కొనుగోలుదారుల కోసం వెతుకుతున్నారు. కానీ ఆ బాంబుల నాణ్యత గురించి ప్రజలకు తెలుసు కాబట్టి, వాటిని కొనేందుకు ఎవ్వరూ ముందుకు రావడం లేదు' అని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. గత 60 ఏళ్లుగా జమ్మూకశ్మీర్ ప్రజలు తీవ్రవాదాన్నిఎదుర్కొన్నారని, అందుకు కారణం కాంగ్రెస్ అని ఆరోపణలు గుప్పించారు. కాంగ్రెస్ హయాంలో దేశం అనేక ఉగ్రదాడుల్ని చూసిందని.. ఉగ్రవాద సంస్థలతో వాళ్లు సమావేశాలు నిర్వహించడాన్ని మన దేశం ఎప్పటికీ మర్చిపోదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 26/11 దాడుల తర్వాత ఆ ఘటనపై వాళ్లు దర్యాప్తు ప్రారంభించే ధైర్యం చేయలేదని, దాడికి పాల్పడిన ఉగ్రవాదులపై కూడా చర్యలు తీసుకునే సాహసం చేయలేక పోయారని చెప్పారు. అలా చేస్తే తమ ఓటు బ్యాంకుపై ప్రభావం పడుతుందని ఇండియా కూటమి నేతలు భావించేవాళ్లని అన్నారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 400 స్థానాలు దాటుతుందని ఉద్ఘాటించిన ఆయన కాంగ్రెస్‌కి 50 సీట్లు కూడా రావని, వారికి ప్రతిపక్ష హోదా కూడా దక్కదని చెప్పుకొచ్చారు.

# కాంగ్రెస్ తప్పులను... సరిదిద్దు కుంటాం

(మొదటిపేజీ తరువాయి)

చర్చకు దారి తీశాయి. త్వరలోనే కాంగ్రెస్ వైఖరి మారుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుత రాజకీయాలకు అనుగుణంగా పార్టీలో మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. లఖ్నోలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో రాజ్యాంగం గురించీ మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాతలు కోరుకుంటున్న స్థాయిలో ఇది ప్రజలకు ఉపకరించడం లేదని అన్నారు. కుల వ్యవస్థ, రిజర్వేషన్‌ల ప్రస్తావనా తీసుకొచ్చారు. పుట్టక ముందే వాళ్ల భవిష్యత్ ఏంటో నిర్ణయించే ఆలోచనా విధానం పెరిగిపోతోందని, వాళ్లు ఏం చేయగలరో ఏం చేయలేరో ముందే డిసైడ్ చేసేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు రాహుల్ గాంధీ. పదవుల కోసం వెంపర్లాడే నేతలు ఎప్పటికీ రియాల్టీ ఏంటో అర్థం చేసుకోలేరని మండి పడ్డారు రాహుల్ గాంధీ. కనీసం ఎదుటి వాళ్లలో ఎంత సత్తా ఉన్నదీ అర్థం చేసుకోలేరని మండి పడ్డారు. కాంగ్రెస్ కొన్ని తప్పులు చేసింది. వాటిని సరిదిద్దుకోవాల్సి ఉంది. ప్రస్తుత రాజకీయాలకు అనుగుణంగా పార్టీ విధానంలో మార్పులు చేర్పులు చేయాల్సిన అవసరమూ ఉంది. ఇక మన దేశంలో కుల వ్యవస్థ గురించి మాట్లాడుకుంటే పుట్టక ముందే వాళ్ల భవిష్యత్‌ని నిర్ణయించేస్తున్నారు. కోట్లాది మంది ఇదే విధంగా ఆలోచిస్తున్నారు. అలాగే బతుకుతున్నారు. సమాజమే వాళ్ల ఫ్యూచర్‌ని డిసైడ్ చేసేస్తోంది. వాళ్లలో ఎంత సామర్థ్యం ఉన్నా అదంతా వృథా అయిపోతోంది. చాలా మంది ఈ పద్ధతిని మార్చేందుకు ప్రయత్నించారు. ఎదిరించి నిలబడ్డారని అన్నారు. నిజానికి ఈ లోక్‌సభ ఎన్నికలు కాంగ్రెస్‌కి చావోరేవో లాంటివే. ఇప్పటికే ఉత్తరాదిలో పూర్తిగా పట్టు కోల్పోయింది ఈ పార్టీ. దక్షిణాదిన మాత్రం తెలంగాణ, కర్ణాటకలో అధికారంలో ఉంది. అయితే...లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం విజయం మాదే అని చాలా ధీమాగా చెబుతోంది బీజేపీ. దక్షిణాదిని కూడా గట్టిగానే సీట్లు సాధిస్తామని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ గట్టిగానే ప్రచారం చేస్తున్నప్పటికీ జాతీయ నాయకత్వం బలంగా లేకపోవడం వల్ల ఆ ప్రభావం లోక్‌సభ ఎన్నికలపై పడే అవకాశాలున్నాయి. రాహుల్ గాంధీ ఒక్కడే పార్టీ బాధ్యతలు తీసుకుని ముందుకు నడిపిస్తున్నప్పటికీ సీనియర్‌లు కొందరు వివాదాస్పద వ్యాఖ్యలు చేసి ఆ పార్టీని ఇరకాటంలో పడేస్తున్నారు. ఇప్పటికే మణిశంకర్ అయ్యర్, శ్యాం పిట్రోడా వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఇక బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేయాలని కుట్ర చేస్తోందంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారమూ విమర్శలకు తావిస్తోంది. నెహ్రూ రిజర్వేషన్‌లకు వ్యతిరేకం అంటూ ఒకప్పటి డాక్యుమెంట్స్‌ని బయటపెట్టి బీజేపీ కౌంటర్ అటాక్ చేస్తోంది.

# తెలుగు రాష్ట్రాల్లో... మైకులు బంద్

(మొదటిపేజీ తరువాయి)

96 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. అలాగే ఎపిలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగనున్నాయి. మొత్తం 175 స్థానాలకు పోలింగ్ జరుగనుంది. జూన్ 1న సాయంత్రం 6 గంటల 30 నిమిషాల వరకు ఎగ్జిట్ పోల్స్ పై ఈసీ నిషేదం విధించింది. మరోవైపు తెలుగు రాష్ట్రాల్లో వైన్ షాపులు బంద్ అయ్యాయి. లోక్ సభ ఎన్నికల క్రమంలో శనివారం సాయంత్రం 6 గంటల నుంచి మద్యం దుకాణాలు బంద్ అయ్యాయి. పోలింగ్ జరిగే మే 13వ తేదీ సాయంత్రం వరకు ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి. కల్లు కంపౌండ్‌లు కూడా ఓపెన్ కావు. పోలింగ్ ముగిసిన తర్వాత తిరిగి ఓపెన్ అవుతాయి. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ఈసీ ఆదేశాలను ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఇక తెలంగాణ నుంచి లోక్ సభ ఎన్నికల్లో మొత్తం 525 మంది పోటీ చేస్తున్నారు. అత్యధికంగా సికింద్రాబాద్ లో 45 మంది, ఆదిలాబాద్ లో అత్యల్పంగా 12



మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇక ఏపీ విషయానికి వస్తే .. 25 లోక్‌సభ స్థానాలకు 454 మంది తలపడుతుంటే 175 అసెంబ్లీ స్థానాలకు 2387మంది పోటీలో నిలిచారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లోలోక్‌సభ ఎన్నికల ప్రచారానికి శనివారం సాయంత్రం తెరపడింది. సార్వత్రిక ఎన్నికల నాలుగో దశలో భాగంగా తెలంగాణలోని 17 లోక్‌సభ నియోజకవర్గాలకు, ఏపీలో 25 పార్లమెంట్, 175 అసెంబ్లీ స్థానాలకు ఈనెల 13న పోలింగ్ జరగనున్న విషయం తెలిసిందే. అత్యంత సమస్యాత్మక ప్రాంతాలైన అరకు, పాడేరు, రంపచోడవరంలో సాయంత్రం 4 గంటలకు, సమస్యాత్మక నియోజకవర్గాలైన పాలకొండ, కురుపాం, సాలూరులో 5 గంటలకు ప్రచారం నిలిపి వేశారు. రాష్ట్రంలోని మిగతా 169 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాయంత్రం 6 గంటలకు ప్రచారం పరిసమాప్తమైంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత తెదేపా అధినేత చంద్రబాబు దాదాపు 90 ప్రజాగళం సభల్లో పాల్గొన్నారు. ఎన్డీయే కూటమి తరఫున ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, జనసేన అధినేత పవన్ కల్యాణ్, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తెలంగాణలోని 106 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో సోమవారం సాయంత్రం 6 గంటల వరకు, 13 సమస్యాత్మక సెగ్మెంట్లలో సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. ఓటింగ్‌కు నిర్దేశించిన సమయం ప్రకారమే శనివారం సాయంత్రం ప్రచారానికి గడువు ముగిసింది. రాష్ట్రంలోని 16 స్థానాల్లో మూడు ప్రధాన పార్టీలు తీవ్రంగా పోటీపడుతుండగా, హైదరాబాద్‌లో మాత్రం ఎంఐఎం కీలకంగా ఉంది.

## పదేళ్లలో తెలంగాణకు... తొమ్మిది లక్షల కోట్లు

(మొదటిపేజీ తరువాయి)



మేనిఫెస్టోప్రకటనలో భాగంగా తెలంగాణకు ప్రత్యేకంగా మీరీరు హామీలు ఇవ్వడం.. గత 10 ఏళ్లలో తెలంగాణకు మోదీ ప్రభుత్వం దాదాపు రూ.9 లక్షల కోట్ల సహకారం అందించిన విషయం తెలిసి ఉండీ మీరీ పార్టీ ప్రకటనల్లో తెలంగాణకు మోదీ ప్రభుత్వం ఏం చేయలేదంటూ విమర్శలు చేయడం మీరీ పార్టీ మరంత దిగజార్చేలా ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రజలను అవమానించేలా ఉన్నాయి. ఎందుకంటే వీటిలో చాలా హామీలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే అమలు చేసింది. మరికొన్నింటిని అమలు చేస్తోంది అంటూ పేర్కొన్నారు. ఇప్పటికే 6 గ్యారెంటీలు, 420 వాగ్దానాలు అమలు చేయలేని మీరీరు తెలంగాణ ప్రజల దృష్టిలో ఈ లేఖ ద్వారా మీరీ పార్టీ విశ్వసనీయత రాహిత్యాన్ని తెలంగాణ ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నాను. మీరీ మేనిఫెస్టోలో పేర్కొన్న విషయాలను ఆయా అంశాల బ్యాక్‌గ్రౌండ్‌ను, తెలంగాణ ప్రజలను మోసం చేసందుకు జరుగుతున్న ప్రయత్నాన్ని వివరిస్తున్నాను, అంటూ కిషన్ రెడ్డి లేఖలో పలు విషయాలను ప్రస్తావించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో బీజేపీ మెనిఫెస్టోలో పొందు పర్చిన విషయాలను చేర్చారని.. అటు ఇటుగా మార్చారంటూ కిషన్ రెడ్డి విమర్శించారు. 73వ, 74వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు నేరుగా కేంద్ర నిధుల మంజూరు చేస్తుందని,కానీ దీనిపై కాంగ్రెస్ అసత్య ప్రచారం చేస్తుందన్నారు. పలు విషయాల గురించి కిషన్ రెడ్డి లేఖలో వివరించారు.

## వంగా గీతను గెలిపిస్తే డిప్యూటిని చేస్తా

(మొదటిపేజీ తరువాయి)



అందుబాటులో ఉంటుందని, పవన్ కళ్యాణ్ ఎన్నికలయ్యాక హైదరాబాద్ పారిపోతారని అన్నారు. ఎన్నికల చివరి ప్రచార సభను పిఠాపురంలో నిర్వహించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు కూటమికి కూడా షాక్ ఇచ్చిన జగన్ ప్రచారంలో భాగంగా కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ గెలిస్తేనే పథకాలన్నీ కొనసాగుతాయని, కూటమి గెలిస్తే పథకాలకు ముగింపు పలికినట్లే అని అన్నారు. ఈ ఎన్నికలు వచ్చే ఐదేళ్లు ఇంటింటి అభివృద్ధిని నిర్ణయించే ఎన్నికలని అన్నారు జగన్. కూటమి నేతలు గత ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోను చెత్తబుట్టలో పడేశారని అన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే కొండచిలువ నోట్లో తలా పెట్టినట్లే అని అన్నారు. 14ఏళ్ళ చంద్రబాబు పాలనలో ఒక్క మంచి పని అయినా చేశారా, బాబు పేరు చెబితే ఒక్క మంచి పని కూడా గుర్తు రాదని అన్నారు. సాధ్యంకాని హామీలతో చంద్రబాబు మేనిఫెస్టో ఇచ్చారని పొరపాటున బాబుకు ఓటు వేస్తే ప్రజలు మోసపోయినట్టేనని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన పిఠాపురంలో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ కూటమి మోసాలను ఎండగట్టారు. ప్రత్యర్థులు నన్ను అవమానిస్తున్నారు.. అవహేళన చేస్తున్నరని వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వంగా గీత అన్నారు. పిఠాపురం ఎన్నికల ప్రచార సభలో ఆమె మాట్లాడారు. కొంగు చాచి అడుగుతున్నాను నాకు ఒక్క అవకాశం ఇవ్వండి. మరోవైపు పవన్ కల్యాణ్ తనపై చేసిన వ్యాఖ్యలకు తనదైన శైలిలో కౌంటరిచ్చారు వంగా గీత. వంగా గీతాను నిలదీయండి అని పవన్ అంటున్నాడు. పిఠాపురంలో పాలిటెక్నిక్ కాలేజ్ తెచ్చినందుకు నన్ను అడగాలా? కాకినాడలో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి తెచ్చినందుకా కరోనా సమయంలో ప్రజల్లో ఉన్నది నేను అని ఆమె వివరించారు.

### మోడీకి ...75 ఏళ్లు వచ్చినా

## ఆయనే ప్రధాని

(మొదటిపేజీ తరువాయి)



10 ఎంపీ సీట్లు తప్పక గెలుస్తున్నాం. 11 చోట్ల విజయావకాశాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 400 సీట్లు వస్తాయని మాకు పూర్తి విశ్వాసం ఉంది. మోదీ ప్రధానిగా ఉంటేనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నారు. మోదీ పాలనలో ఉగ్రవాద దాడులు లేవు. తెలంగాణలో రామగుండం ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ నిర్మించాం. సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు చేశాం. ఇలా ఎన్నో కీలక సంస్థలను నెలకొల్పాం. తెలంగాణ ప్రభుత్వ స్టీరింగ్ ఇప్పటికీ ఓవైసీ చేతిలోనే ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలుకావడం లేదు. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామన్నారు. అదీ లేదు. రైతు భరోసా కింద రూ.15వేలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. కౌలు రైతులకు రూ.15వేల ఆర్థిక సాయం లేదు. విద్యార్థులకు రూ.5 లక్షలు ఇస్తామని చెప్పి మోసం చేశారు. భాజపా ప్రభుత్వం రిజర్వేషన్లు రద్దు చేస్తుందంటూ కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది. నా వీడియోను ఎడిట్ చేసి తప్పుడు ప్రచారం చేశారు. కాంగ్రెస్ వస్తే.. మళ్లీ ఆర్టికల్ 370ని పునరుద్ధరిస్తారని అమిత్ షా అన్నారు. తెలంగాణలో బీజేపీకి మంచి స్పందన ఉందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో బిజెపి 10 సీట్లు గెలుస్తుందని చెప్పారు. మూడోసారి మోదీ ప్రధాని కావడం ఖాయమని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్టీరింగ్ ఇంకా ఓవైసీ చేతిలోనే ఉందన్నారు. కాంగ్రెస్ కు తెలంగాణ ఏటిఎంలా మారిందని విమర్శించారు. దక్షిణాదిలో బీజేపీ అద్భుతంగా విజయం సాధించబోతుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. త్వరలో ప్రధాని నరేంద్ర మోడీకి 75 ఏళ్లు వస్తాయని, ఆయన స్థానంలో తర్వాతి ప్రధాని ఎవరంటూ ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ లేవనెత్తిన ప్రశ్న ఇప్పుడు చర్చనీయాంశంగా తయారయింది. దీనికి కేంద్ర మంత్రి అమిత్ షా శనివారం స్పష్టీకరణ ఇచ్చారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయం

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**సైనిక్ పురి, మే 11 (నిఘా న్యూస్):** మల్కాజ్ గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు ఖాయయని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం చివరి రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా కాప్రా డాక్టర్ ఏఎస్ రావు నగర్ చర్లపల్లి డివిజన్ లలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్నా రాష్ట్రానికి చేసింది ఏమి లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలో ఒక్క ఆర్టీసీ ఫ్రీ బస్సు తప్ప ఏ ఒక్క గ్యారెంటీ అమలు జరగడంలేదని ప్రజలు గమనిస్తున్నారని బిఆర్ఎస్ కు పట్టం కడతారని పేర్కొన్నారు. స్థానికుడైన ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించి మల్కాజిగిరి అభివృద్ధికి ప్రజల తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ను గెలిపిస్తే రాహుల్ ప్రధాని అవుతారు

### టిపిసిసి మెంబర్ వినోద్ ముదిరాజ్



**రామంతపూర్, మే 11 (నిఘా న్యూస్):** మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని టిపిసీసీ మెంబర్ వినోద్ ముదిరాజ్ పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి రామంతపూర్ డివిజన్ 9 లో శనివారం ఆయన నాయకులు కార్యకర్తలు కలిసి సునీత రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ మల్కాజ్గిరి అభ్యర్థి పట్నం సునీత రెడ్డి చేతి గుర్తు పైన ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ సునీత రెడ్డిని గెలిపించు కుంటే ఢిల్లీలో రాహుల్ గాంధీ ని దేశ ప్రధానమంత్రిగా చేయగలుగుతామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అహర్నిశలు కష్టపడి అత్యధిక ఓట్లు చేతి గుర్తుపై వేయించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ గెలుపుతోనే సంక్షేమం అభివృద్ధి సాధ్యం

### పట్నం సునీత మహేందర్ రెడ్డి



**మౌలాలి, మే 11 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ అభ్యర్థి పట్నం గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బంది లేని సంక్షేమ పాలన సాధ్యమన్నారు. ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బి కాలనీ లోని కైలాష్ గిరిలో జరిగిన కార్నర్ మీటింగ్ లో అభ్యర్థి పట్నం సునీత రెడ్డి ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి, డివిజన్ కోర్డినేటర్ కంది శ్రవణ్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. ఇతర పార్టీల నాయకులు, అభ్యర్థులు చెప్పె మాయమాటలు నమ్మి ఓటేసి మోసపోవద్దన్నారు. దేశంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ లో సునీత రెడ్డి గెలిచి తీరాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జలగం వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## వెంకటాపూర్ పిటి గ్రామంలో కాంగ్రెస్ ప్రచారం



**తూప్రాన్, మే 11 (నిఘా న్యూస్):** మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా తూప్రాన్ మున్సిపల్ పదో వార్డు బూత్ నెంబర్ 32 వెంకటాపూర్ పిటి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని చేశారు. కాంగ్రెస్ యువ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం ముమ్మరంగా కొనసాగింది ఇందులో భాగంగా హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో నీలం మధును గెలిపించాలని వేడుకున్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరిచిందని మీ ఓటు హక్కును హస్తము గుర్తుకు వినియోగించుకోవాలని వారు వివరించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

# భువనగిరి గడ్డపై బీసీ బిడ్డను గెలిపించండి



### బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ

**చౌటుప్పల్, మే 11 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో జనాభాలో 60 శాతం పైగా ఉన్న బీసీ కుల సంఘాలన్నీ రాజకీయ పార్టీలకు అతీతంగా ఏకమై భువనగిరి గడ్డపై బీసీల జెండా ఎగుర వేయాలని బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ పిలుపునిచ్చారు. స్వాతంత్రం సిద్ధించి 77 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు చట్టసభలలో ప్రాతినిధ్యం దక్కని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ బహుజన సామాజిక వర్గాలకు చెందిన అనేక కులాల వారు ఉన్నారని అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం గా అన్ని రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని బీసీ సంఘాల ద్వారా వివిధ మార్గాల ద్వారా అనేక పోరాటాలు నిర్వహిస్తూ వస్తున్నాం. ఈ పోరాటాల ఫలితంగా రాజకీయ పార్టీలు బహుజన సామాజిక వర్గాలకు సీట్లు కేటాయిస్తూ వస్తున్నాయి. అందులో భాగంగా భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో ప్రధాన రెండు పార్టీలైన బిజెపి బీఆర్ఎస్ బీసీ సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులకు సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 90 శాతం పైగా ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ బహుజన వర్గాలు అన్ని ఏకమై అట్టడుగు వర్గానికి చెందిన బీసీ సామాజిక వర్గం కురుమ కులము నుండి అంచలంచలుగా ఎదుగుతున్న క్యామ మల్లేష్ కురుమను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఇదే పార్లమెంట్ లో నర్సయ్య గౌడ్ ని గెలిపించారు. కావున ఈసారి క్యామ మల్లేష్ కురుమకి అవకాశం ఇవ్వాలని బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ భువనగిరి పార్లమెంట్ లో ఉన్న బహుజనులందరు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో బాలం ఈశ్వర్ కురుమ, కుండే సత్తయ్య, కర్రె శంకరయ్య, బండారు వెంకన్న, బాలం రవి,వెంకన్న చారి, పాండు గౌడ్,విజయ్ యాదవ్,ఒగ్గు బీరప్ప, లక్ష్మణ్, మచ్చేందర్ 20 బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మాదిగలను మోసం చేసిన కాంగ్రెస్

### చేవెళ్లలో బీజేపీ అభ్యర్థిని గెలిపించండి

### ఎమ్మార్పీఎస్ నాయకులు బొర్ర రవి మాదిగ



**బాలాపూర్, మే 11 (నిఘా న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని గుర్రం గూడా నాదర్గుల్ మల్లాపూర్ గ్రామాలలో బీజేపీ మానిఫెస్టో కరపత్రాలు పంచుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న మోసపూరితమైన వాగ్దానాలు చేస్తూ, తెలంగాణ మాదిగ సమాజాన్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని, బిఆర్ఎస్ ను చిత్తుచిత్తుగా ఓడించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. మహేశ్వర నియోజకవర్గం మాదిగలు, మాదిగ ఉపకులాలను, బీసీలను జాగృతం చేస్తూ మాదిగల ద్రోహిగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతాడని, పార్లమెంటు స్థానాలలో ఒక్కటి కూడా మాదిగలకు ఇవ్వక పోవడం ఇది చాలా అవమానకరంగా మాదిగలు భావిస్తున్నారని అన్నారు. రాష్ట్ర స్థాయిలో రేవంత్ రెడ్డి మాదిగలను మోసం చేస్తే, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు అదే కొనసాగిస్తున్నాయని విమర్శించారు. చేవెళ్ల పార్లమెంటు ఎలక్షన్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. ఈ ప్రచారంలో అదిలాప్రమ్ముష్, పుట్టగల రాము, చింతల చిన్న, అడ్డాకుల సురేష్, నరసింహ, మాదిగలు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ పీ నాయకులు పాల్గొన్నారు.

# ఓటు వేయకుంటే ప్రశ్నించే హక్కును కోల్పోతాం



- ప్రలోభాలకు లొంగకుండా
- ఓటును వినియోగించు కోవాలి
- పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్

**ఖమ్మం, మే 11 (నిఘా న్యూస్):** ఓటుహక్కు వున్న ప్రతిఒక్కరు తమ ఓటుహక్కును ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు, ప్రధాన కార్యదర్శి కొండమీది వెంకట్, ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు కోరారు. శనివారం ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ నందు ఓటరు అవగాహనలో భాగంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన వారు పాలకులుగా శాసనాలు చేస్తారని, ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేస్తాయని, ఓటు వేయకుంటే మనం ప్రశ్నించే హక్కును కోల్పోతామని వారు తెలిపారు. ఖమ్మం జిల్లా చైతన్యవంతమైన జిల్లా అని, 5 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఓట్ల పండుగలో ప్రతిఒక్కరు తమ ఓటు వేయాలన్నారు. మేధావులు ఆలోచించాలని, ఓటుహక్కు ఉన్న వారు, తమ ఓటుహక్కు ఎక్కడ ఉంటే అక్కడ తప్పక వినియోగించుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రానైట్ భాస్కర్ హరిబాబు, శ్రీకాంత్, శ్రీనివాస్ సదానందం, వెంకట రెడ్డి, ఉపేందర్ సైలార్,జనార్దన్ రమేష్, గోవర్ధన్ మొదలైన వారు పాల్గొన్నారు.

# పని చేసే వారికే పట్టం కట్టండి

- రాజకీయాలకు అతీతంగా ఆలోచించండి
- సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి



**భువనగిరి, మే 11 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్న తనను రాజకీయంగా చూడకుండా ప్రజల కోసం పోరాడే అభ్యర్థిగా ఓటేసి గెలిపించాలని సిపిఎం భువనగిరి పార్లమెంటు అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజా ఉద్యమాల పట్ల అనేక పోరాటాలు నడిపిన నాకు ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేస్తూ ఒక అవకాశం కల్పించి ఎంపీగా గెలిపించాలని రాజకీయంగా చూడకుండా ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ ఎన్నికలు దేశ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలని కార్పొరేట్లకు పెట్టుబడుదారులకు డబ్బున్న బడా నాయకులకు ఓటు వేసి గెలిపిస్తే ప్రజలకు మరిన్ని కష్టాలు తప్పవని ప్రజల కోసం పోరాడే సిపిఎం అభ్యర్థిగా ముందుకు వచ్చిన తన పట్ల మంచి నిర్ణయం తీసుకొని ఓటు వేసి గెలిపించాలని కోరారు. భువనగిరి పార్లమెంటుకు మూడుసార్లు ఇప్పటికే ఎన్నికలు జరిగాయని మూడుసార్లు ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు ఏనాడు గ్రామాలను ప్రజలను పట్టించుకోలేదని అటువంటి వారందరికీ తగిన బుద్ధి చెప్పాలని కోరారు. తనను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత ప్రజలకు భువనగిరి కేంద్రంగా అందుబాటులో ఉంటూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కలుకూరి రామచందర్,సిపిఎం శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి, చేగురి నరసింహ,ఆకుల మారయ్య,మాదుగుల వెంకటేశం,రొండి మల్లేశం,నాగేల్లి లక్ష్మయ్య,రొండి రాములు,చేగురి రాములు,మెట్టు లక్షమమ్మ,మాదుగుల కృష్ణవేణి,సిర్పంగి స్వప్న,వేముల జ్యోతి బసు తదితరులు పాల్గొన్నారు.

## ఇమాంపూర్ లో బిఆర్ఎస్ ప్రచారం



**తూప్రాన్, మే 11 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండలంలోని ఇమాంపూర్ గ్రామంలో ప్రజలు ఏచోట పనిచేసిన ఆచోటకు వెళ్లి నాయకులు కారు గుర్తుకు ఓటు వేయమని ప్రాధేయ పడుతున్నారు. మెదక్ ఎంపీ. అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా బిఆర్ఎస్ మండల నాయకులు బాబుల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ బృందం ప్రజలు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాలలో చేసిన అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని కారు గుర్తుకు ఓటు వేయమని వివరించారు. ఈ కార్యక్రమంలో స్వామి గౌడ్, జనార్దన్, హరీష్ గౌడ్, గుర్రం ఎల్లం, బిఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ బీమా చెక్కు అందజేత



**తూప్రాన్, మే 11 (నిఘా న్యూస్):** ప్రతి వ్యక్తి జీవిత భీమా పాలసీ చేసుకుంటే ఆ కుటుంబానికి ఇన్సూరెన్స్ పాలసీ కొండంత అండాగా నిలుస్తుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, హైదరాబాద్ జోన్ డి జి ఎం. నరేందర్ అన్నారు. కుర్మ లక్ష్మయ్య ఇటీవల కరెంటు షాక్ కు గురై మృతి చెందాడు.ఇతనికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మెదక్ బ్రాంచ్ లో ఇన్సూరెన్స్ పాలసీ వున్నందున 12,60,000 రూ.బీమా చెక్కును డిజిఎం నరేందర్ నామిని అయిన కురుమ మల్లమ్మకు అందచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డిజిఎం నరేందర్, ఆర్ఎం.విజయ్, బ్రాంచ్ మేనేజర్ విమల దేవి, బి.డి.యం.నాగరాజు, డి.ఒ.మల్లేశం, అనిల్ రెడ్డి, ఎస్ ఒ.ప్రభాకర్, సంగయ్య బి డి ఇ సత్యనారాయణ గౌడ్, బ్రాంచ్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్పొరేటర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలి



**గడ్డి అన్నారం, మే 11 (నిఘా న్యూస్):** గడ్డి అన్నారం డివిజన్ పరిధిలో బిజెపి కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ బైక్ ర్యాలీ ఇచ్చినట్లు తెలిపారు. ర్యాలీ పెద్ద సంఖ్యలో నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు. మే 13 న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రధాని మోదీ నాయకత్వాన్ని బలపరుస్తూ బిజెపి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.

## ఏడు లక్షల నగదు పట్టివేత



**నారాయణపేట, మే 11 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా నర్వ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంపీడీవో కార్యాలయ చౌరస్తాలో పోలీసులు, ఎస్ ఎస్ టి టీమ్ వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో మహాలక్ష్మి వైన్స్ వారు పవన్ రెడ్డి, శంకర్ రెడ్డి ల వాహనాలు తనిఖీ నిర్వహించగా వారి వద్ద నుండి ఏడు లక్షల రూపాయలను పట్టుకొని విచారించగా వారు వైన్స్ కు సంబంధించిన డబ్బులుగా తెలిపారు. అట్టి అమౌంట్ కి ఎలాంటి రసీదు లేనందున అట్టి డబ్బులను సీజ్ చేసి గ్రీవియన్ కమిటీకి పంపించడం జరిగిందని నర్వ ఎస్ ఐ కుర్మయ్య తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరైనా 50 వేల రూపాయల కంటే ఎక్కువగా డబ్బులను తీసుకువెళ్ళ రాదని ఒక వేళ తీసుకెళ్తే వాటికి సంబంధించిన తగు పత్రాలు కలిగి ఉండాలని లేనిచో అమౌంట్ సీజ్ చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

## వేములకొండలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



**వలిగొండ, మే 11 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగి జిల్లా వలిగొండ మండలం వేములకొండ గ్రామంలో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుపుల వెంకటేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ గెలుపు కోసం గడపగడపకు తిరుగుతూ చెయ్యి గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి కే సి రెడ్డి నీరజ మండల కో ఆప్షన్ మెంబర్ ఎస్కే రసూల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు సిపిఐ నాయకులు తాలూకా యాదయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షులు ఇంజమూర్ శ్రీను కాడిగల రవి బుంగ మణెమ్మ పట్టడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# టెక్కలిలో వైసిపి ఇంటింటా ప్రచారం



టెక్కలి, మే 11 (నిఘా న్యూస్): టెక్కలి నియోజకవర్గం సంతబొమ్మాళి మండలం పాలతలగాం పంచాయితోలోనూ, టెక్కలి మండలం బొప్పాయి పురం, అక్కవరం పంచాయతీలలోనూ వైఎస్సార్సీపీ అభ్యర్థి దువ్వాడ. శ్రీనివాస్ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం ఈ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అమ్మఒడి,ఆసరా చేయూత, రైతు భరోసా విద్యా దీవెన,వసతి దీవెన వంటి సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాల్లో గుడికట్టుకున్నారని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పేదలకు వరమన్నారు. మీకిచ్చిన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న దువ్వాడ శ్రీనివాస్ అనే నన్ను,ఎం.పి.గా పోటీ చేస్తున్న పేరాడ. తిలక్ ను గెలిపించాలని కోరారు. అందులో భాగంగా ప్రతి గడపకు వెళ్ళి సంక్షేమ ప్రభుత్వానికి మళ్ళీ ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. తమ గ్రామానికి వచ్చిన తమ ఆత్మీయ నేతకు గ్రామ ప్రజలు జేజేలు పలికారు. ప్రజాహితం కోరుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దువ్వాడ వివరించారు. పార్టీలకు, మతాలకు,కులాలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత వైసిపి సర్కార్ కే దక్కిందని దువ్వాడ వివరించారు.ప్రతి గ్రామంలోనూ మౌలిక వసతులు పూర్తిస్థాయిలో కల్పించి,గ్రామాల రూపు రేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. రామ రాజ్యాన్ని తలపించే అద్భుతమైన పరిపాలన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో సాకారం అయిందన్నారు. సంక్షేమ రాజ్యం ఇదేవిధంగా కొనసాగాలంటే అన్ని వర్గాల ప్రజానీకం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అంటే,రానున్న ఎన్నికల్లో వైయస్సార్సీపీకి అండదండలు అందించాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఘన విజయం అందించడం ద్వారా సంక్షేమ పథకాలు కలకాలం కొనసాగేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. పాలతలగాం సర్పంచ్ నక్కిట్ల.అప్పన్న, ఎంపీటీసీ సభ్యులు అప్పలనాయుడు, బొప్పాయిపురం పంచాయతీ లో కూన. సూర్యారావు, కూన.చంద్రరావు,అక్కవరం పంచాయతీలో అప్పలనాయుడు,ఎంపీటీసీ సభ్యులు రాజేష్,సంతబొమ్మాళి, టెక్కలి మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, గృహసారదులు,వివిధ హోదాలలో గల సీనియర్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించండి

## మున్నూరు కాపు ఐక్య పోరాట సమితి



అంబర్ పేట్, మే 11 (నిఘా న్యూస్): సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ ను ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మున్నూరు కాపు ఐక్య పోరాట సమితి విజ్ఞప్తి చేసింది. అందరివాడిగా అందుబాటులో ఉండే వ్యక్తిగా నగరం పై మంచి పట్టు ఉన్న వ్యక్తిగా ఆరుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉన్న దానం నాగేందర్‌కు ఓటు వేసి అభివృద్ధికి దోహదపడాలని సమితి నేతలు పేర్కొన్నారు. శనివారం అంబర్ పేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమితి రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది కొండూరు వినోద్ కుమార్, సమితి ప్రధాన కార్యదర్శి, మున్నూరు కాపు తరపున ప్రచార కమిటి సభ్యుడు కట్టెల సుభాష్, అంబర్ పేట నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కె.రామ్మోహన్ రావు పాతబస్తీ మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడు మడిగెల భాస్కర్ రావు, శాలిబండ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ తిరుపతి చంద్రశేఖర్, మహిళా నాయకురాలు ఆకుల మంజుల తదితరులు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి దానం నాగేందర్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. మున్నూరుకాపులతో పాటు సికింద్రాబాద్ ఓటర్లంతా కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయాలని కోరారు.

# ఏఎస్ రావు నగర్ లో బీజేపీ బైక్ ర్యాలీ



కాప్రా, మే 11 (నిఘా న్యూస్): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆఖరి రోజున బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రచారాన్ని డివిజన్ పరిధిలోని వీధులన్నీ వివిధ పార్టీల ప్రచారాలతో మారుమోగిపోయాయి. ఈ నేపథ్యంలో డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వందల బైక్ లతో ర్యాలీ నిర్వహించారు. డివిజన్ పరిధిలోని కమలానగర్, మహేష్ నగర్, శ్రీనివాస్ నగర్, హై టెన్షన్ రోడ్ తదితర కాలనీలలో విస్తృతంగా తిరుగుతూ బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకురాలు రమాదేవి మాట్లాడుతూ మల్కాజిగిరి గడ్డపై గెలిచేది ఈటల రాజేందరే అని అన్నారు. దొంగ సర్వేలతో ప్రజలను గందరగోళం చేస్తున్నారని వాటిని నమ్మొద్దని అన్నారు. ప్రజలు ఎప్పుడో బిజెపికి ఓటు వేయాలని నిర్ణయించుకొని ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు రమేష్ యాదవ్ మరి మోహన్ రెడ్డి తాడూరి శ్రీనివాస్ సోహన్ సింగ్ చిత్తారి, కిషోర్ సీతారాం రెడ్డి సోమేశ్వర నాయుడు, సందీప్, సురేష్, రోహిత్, బాలరాజ్, శ్రీకాంత్, శ్రీనివాస్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వినోద్ కుమార్ కే యువత మద్దతు

## బిఆర్ఎస్ యువ నాయకులు మనోహర్ స్వామి



ముస్తాబాద్, మే 11 (నిఘా న్యూస్): కరీంనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ ను అధిక మెజారిటీతో గెలిపించడానికి యువత ముందుంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో యువత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినోద్ కుమార్ పార్టీ ఆవిర్భావం నుండి కేసీఆర్ వెంట నడుస్తూ తెలంగాణ రాష్ట్ర సాధనలో దేశంలోని అన్ని పార్టీలను మెప్పించడంలో ముఖ్య పాత్ర పోషించారని, పార్లమెంటు సభ్యునిగా రాజ్యాంగ బద్ధంగా రాష్ట్రానికి రావలసిన నిధులు, హక్కులను సాధించి కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి జాతీయ రహదారులు,కరీంనగర్ స్మార్ట్ సిటీ, రైల్వే లైన్ తెచ్చిన ఘనత వినోద్ కుమార్ కు మాత్రమే ఉందని పేర్కొన్నారు. విద్యావంతుడు మన వినోద్ అన్నను మరోసారి గెలిపిస్తే కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి తమ శాయశక్తులా కృషి చేస్తారని కరీంనగర్ కు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్, ఐటీ ఇంక్యుబేటర్స్, ప్రతి జిల్లాకు నవోదయ పాఠశాల, టెక్స్ టైల్ పరిశ్రమలు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పని చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి విద్యార్థి మండల అధ్యక్షుడు యండి. నవాజ్. అన్వర్, కోడె శ్రీనివాస్,సుంచు సుధాకర్, ప్రశాంత్, దినేష్, ఆదిల్,రాజు,సుదర్శన్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి ఆడబిడ్డ ఆత్రం సుగుణని గెలిపించాలి



## ముధోల్ కాంగ్రెస్ ఇంచార్జ్ బోస్లే నారాయణరావు పటేల్

లోకేశ్వరం, మే 11 (నిఘా న్యూస్): పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణక్క గెలుపు కోసం లోకేశ్వరం మండలంలోని పుస్పూర్ గ్రామంలో శనివారం నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా ముధోల్ నియోజకవర్గ ఇంచార్జీ, మాజీ శాసనసభ్యుడు బోస్లే నారాయణ రావు పటేల్,పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అలాగే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే ఐదు న్యాయాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లోకేశ్వరం మండల ఎంపీపీ లలిత భోజన్న, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం సుదర్శన్ రెడ్డి, వైయస్ ఎంపీపీ నారాయణ రెడ్డి,భైంసా పట్టణ సీనియర్ నాయకులు ఓం ప్రకాష్ లడ్డా, శంకర్ చంద్రే, ప్రధాన కార్యదర్శి సోమ సుధీర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు కొండాపురం శ్రీనివాస్, ఎంపీటీసీలు సాయ రెడ్డి, అనిల్ గన్ను సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచులు నర్సయ్య, ముత్తన్న, సాయన్న,సీనియర్ నాయకులు గన్ను నర్సారెడ్డి,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లిలో బీజేపీ కార్పొరేటర్ ప్రచారం



చంద్రగిరి, మే 11 (నిఘా న్యూస్): చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని,చిత్తూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి ప్రసాద్ రావు'ని గెలిపించాలని పాకాల మండలం ఉప్పరపల్లి పంచాయతీ సూరినేనివారిపల్లిలో బెంగళూరు హొస్కోట బీజేపీ కార్పొరేటర్ ఎస్.నితిన్ శ్రీనివాస్,కొంగర బాలాజీ,బి.మదనమోహన్ చౌదరి పిలుపుమేరకు శనివారం వచ్చి ఎమ్మెల్యే అభ్యర్థిని ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ఊట్లవారిపల్లి, అగ్రహారం, ఉప్పరపల్లిలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు, ఎం.కృష్ణమూర్తి,డి.దామోదర్ నాయుడు,మల్లికార్జున్ నాయుడు, రవి మాజీ ఎంపిటిసి నాగరాజ్ ఎం.భరత్ నాయుడు, గౌతమ్, మనోజ్,నితిన్,భాను,కేశవులు,ఎం.లోక సుబ్రహ్మణ్యం సుబ్బయ్య, మొగిలి, వి.రమణ, లేపాక్షి, పి.కిరణ్ రెడ్డి, ప్రసాద్ సిద్ధులు ప్రవీణ్ టిడిపి జనసేన బిజెపి నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపేటలో కాంగ్రెస్ బైక్ ర్యాలీ



నారాయణపేట, మే 11 (నిఘా న్యూస్): స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కుంభం శివకుమార్ రెడ్డి నేతృత్వంలో నారాయణ పేట పట్టణ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డితో కలిసి ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున చివరి ప్రచారంప్రచార ర్యాలీ నిర్వహించారు. వంశీచందర్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటేసి తమను గెలిపించాలని ప్రజలను కోరారు.అంతకుముందు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌస్,సుదాకర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ అనసూయ చంద్రకాంత్,వైస్ చైర్మన్ హరి నారాయణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వ మండలంలో బిజెపి ఇంటింటి ప్రచారం

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి




నారాయణపేట, మే 11 (నిఘా న్యూస్): నారాయణపేట జిల్లా నర్వ మండలం కేంద్రంలోని కాల్వల గ్రామంలో పర్యటించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణకు మద్దతుగా ప్రచారం నిర్వహించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అనేక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ఇస్తున్న నరేంద్రమోదీ ప్రధానమంత్రి గా కావాలంటే దేశ అభివృద్ధి పథంలో దూసుకువెల్లాలి అంటే మన ప్రాంత అభివృద్ధి జరగాలి అంటే కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి డీకే అరుణని భారీ మెజారిటీ తో గెలిపించాలని బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వావిళ్ళ రవి కుమార్ రెడ్డి బూత్ అధ్యక్షుడు అంజి రెడ్డి వాకిటి అంజన్న సాయిలు వద్దే కిష్టప్ప వద్దే భగవంతు రాజారెడ్డి సత్యనారాయణ బి.అంజన్న, చిన్న వెంకటేష్ బీజేపీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పలలో పోలీసుల కవాతు

### పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి



దేవరుప్పుల, మార్చి 11 (నిఘా న్యూస్): దేవరుప్పుల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ నుండి ప్రధాన చౌరస్తా మీదుగా ప్రధాన రహదారి గుండా కేంద్ర సాయుధ బలగాలతో పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి శనివారం ఉదయం పోలీస్ కవాతు నిర్వహించారు. ముందుగా కవాతును జెండా ఊపి ప్రారంభించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్లు అభద్రతకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వారిలో భరోసా కల్పించడానికి పోలీసు కవాతును నిర్వహిస్తున్నామని,ప్రశాంతంగా నిర్వహించేందుకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తుగా పోలీసు కవాతు నిర్వహిస్తున్నమని, ఎక్కడైనా సమస్యాత్మక సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని సీఐ మహేందర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల ఎస్సై చెన్నకేశవులు,పాలకుర్తి మండల ఎస్సై ప్రసన్న కుమార్, ఏఎస్సై సదానందం సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ లో చేరికలు



నాగార్జునసాగర్, మే 11 (నిఘా న్యూస్): పెద్దవూర మండల పరిధిలోని పరివేదుల చింతపల్లి గ్రామ పంచాయతీలనుండి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, పెద్దవూర జడ్పిటిసి అబ్బిడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన ఉప సర్పంచ్లు ఎంపీటీసీలు మండల గ్రామస్థాయి నాయకులు నాగార్జున సాగర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి సమక్షంలో నాగార్జునసాగర్ లోని జానారెడ్డి నివాసంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో చింతపల్లి తాజా మాజీ ఉపసర్పంచ్ కొండలు, పరివేదుల ఎంపీటీసీ శ్రీరాములు గ్రామ శాఖ అధ్యక్షులు రామకృష్ణ, రైతు సంఘం అధ్యక్షులు వెంకటరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు సురేందర్ రెడ్డి వీరితోపాటు 150 కుటుంబాలకు చెందిన వారు పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి తాజా మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఉప్పల్ డివిజన్ లో ఎంపీఆర్ ప్రచారం



ఉప్పల్, మే 11 (నిఘా న్యూస్): మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి గెలుపు కోసం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పాదయాత్ర చేపట్టారు. శనివారం ఉప్పల్ డివిజన్ లోని మల్లికార్జున్ నగర్, శేషసాయి నగర్, స్వరూప్ నగర్, పద్మావతి కాలనీ, వెంకటేశ్వరా కాలనీ, ఆనంద్ నగర్, సెవెన్ హీల్స్ కాలనీ తదితర కాలనీలలో ఈ పాదయాత్ర జరిగింది. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ పట్నం సునీత రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతోనే మల్కాజ్గిరి నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సువర్ణ పాలన అందిస్తున్నట్టుగా గుర్తు చేశారు. కార్యక్రమంలో కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ లో బిజెపి బైక్ ర్యాలీ

### కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



హయత్ నగర్, మే 11 (నిఘా న్యూస్): బిజేపీ నినాదాలతో హోరెత్తిన ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ ప్రధాన రహదారి. బైక్ ర్యాలీలో బీజేపికో ఓట్ దో భారత బచావో ఈటెల గెలుపు తెలంగాణ భాజాపా గెలుపు. నినాదాలతో కార్పొరేటర్ నవజీవన్ సారధ్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో మెజారిటీగా ఎస్సిఎస్టీ బీసీ ఓటర్లు అధికంగా ఉండడం వల్ల ఈటెల గెలుపు సాధ్యమేననీ అంటున్న నియోజకవర్గం ప్రజలు. బైక్ ర్యాలీ లో ముఖ్య అతిథులుగా ఈటల జమున పాల్గొనడం విశేషం. భాజాపా ర్యాలీ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజ్గిరిలో ఈటల రాజేందర్ అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ ప్రజలందరూ మరోసారి నరేంద్ర మోడీని దేశ ప్రధానిగా కోరుకుంటున్నారని వారు తెలిపారు. బైక్ ర్యాలీలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు బీజేపీ అభిమానులు పలు కాలనీ వాసులు తదీతరులు పాల్గొన్నారు.

## ఓటు వేసిన వారికి...

### వండర్లాలో 20 శాతం తగ్గింపు




గండిపేట, మే 11 (నిఘా న్యూస్): ఓటింగ్ ఆవశ్యకత పట్ల అవగాహన కల్పించటంలో భాగంగా భారత దేశంలోని అతిపెద్ద అమ్యూజ్‌మెంట్ పార్కు అయిన వండర్లా హాలిడేస్ లిమిటెడ్, తాము ఓటు వేసినట్లుగా ఎన్నికల అధికారులు వేసే సిరా గుర్తును చూపించే కస్టమర్‌లకు తమ హైదరాబాద్ పార్క్‌కి టిక్కెట్‌లపై 20 శాతం తగ్గింపును అందిస్తామని వండర్లా హాలిడేస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ చిట్టిలపిల్లి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ వండర్లా హైదరాబాద్ పార్క్‌లో మే 13, 14, 15 తేదీల్లో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ బుకింగ్‌లకు ఈ ఆఫర్ వర్తిస్తుందన్నారు. ఆఫర్‌ను పొందేందుకు, పార్క్ ప్రవేశ ద్వారం వద్ద సిరా వేసిన వేలును చూపవలసి ఉంటుందన్నారు. బాధ్యతగల పౌరులుగా ఓటు వేయడం మన కర్తవ్యం అన్నారు. ఓటు వేయమని వ్యక్తులను ప్రోత్సహించడంలో ఈ కార్యక్రమం తాము వేసిన అతి చిన్న అడుగు అన్నారు.

## బడంగ్ పేట్ లో కాంగ్రెస్ భారీ ర్యాలీ

### పీసీసీ కార్యదర్శి అమరేందర్ రెడ్డి




**బాలాపూర్, మే 11 (నిఘా న్యూస్):** చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి లక్ష మెజారిటీతో విజయం సాధిస్తారని పీసీసీ కార్యదర్శి యెల్మేటి అమరేందర్ రెడ్డి న్నారు. శుక్రవారం బడంగ్ పేట్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా ప్రచారానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కొండల్ రెడ్డితో కలిసి కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. రాష్ట్రంలో పార్టీ అధికారం చేపట్టిన తర్వాత పార్టీ హామీఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఐదు అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంటు ఇంచార్జీ నేరెళ్ళ శారద, జిల్లా అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి, మేయర్ పారిజాత నర్సింహారెడ్డి, ఇన్చార్జ్ నిజాముద్దీన్, బడంగ్పేట్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి, మే 11 (నిఘా న్యూస్):** మాదాపూర్ లోని శిల్పరామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం కూచిపూడి,భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. కుమారి మేధా శ్రీగిరి కూచిపూడి నృత్య ప్రదర్శనలో వందే ఉమా సుతం,జయదేవ అష్టపడి సంచారధారాధ,మండూక శబ్దం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. మాయ డాన్స్ అకాడమీ కుమారి భావన గౌరీ, బృందం భరతనాట్య ప్రదర్శనలో నటేశ కౌతం, ఓం గ్రీమ్ ఝూన్సీ కి రాణి విషమ కార కణ్ణన్ తిల్లాన అంశాలను రుహాణి, ఐర భావన, సౌరభ్ అనన్య, విపిన్, అలంకృత, డోయల్ మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు.ఈ కార్యక్రమానికి అన్న రావు,ప్రముఖ నాట్య కళాకారిణి కుమారి పూజిత కృష్ణ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందిచారు.

## ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి



**విశాఖపట్నం, మే 11 (నిఘా న్యూస్):** ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని హర్యానా రాష్ట్ర మాజీ ముఖ్య ఎన్నికల అధికారి సీనియర్ ఐఏఎస్ డాక్టర్ దిలీప్ సింగ్ పిలుపునిచ్చారు. సిటిజన్స్ ఫోరం ఫర్ డెమోక్రసీ తరపున విశాఖ జిల్లా ఎన్నికల పరిశీలకులుగా విష్ చేసిన ఆయన శనివారం మాధవధార లోని వివిధ వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును అందరూ వినియోగించు కోవాలని కోరారు.

## కాంగ్రెస్ వి మోసపూరిత వాగ్దానాలు

### టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు



**గంభీరావుపేట, మే 11 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ నాయకుల మోసపూరిత వాగ్దానాలను ప్రజలు నమ్మవద్దని టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు పేర్కొన్నారు. గంభీరావుపేట మండలం ముస్తఫా నగర్ గ్రామంలో ఎంపీ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ కు మద్దతుగా స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి ఏకమయ్యాయని ఆరోపించారు. బిఆర్ఎస్ తోనే అన్ని వర్గాలకు సమ న్యాయం జరిగిందని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి వినోద్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఐలేని నర్సింగారావు,వార్డు మెంబర్ల ఫోరం మాజీ అధ్యక్షులు బండ రమేష్, మాజీ వార్డు సభ్యులు కొక్కు వెంకటి, నాయకులు శివంది దేవేందర్, శివరాత్రి నర్సింలు, సుద్దాల సత్తయ్య చిలుకా నందం ఐలేని రాజేశ్వరరావు జనగామ రామారావు, మహిళలు పాల్గొన్నారు.

## చేవెళ్లలో బిఆర్ఎస్ విజయం ఖాయం



**శేరిలింగంపల్లి, మే 11 (నిఘా న్యూస్):** చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ విజయం ఖాయమని, లక్ష ఓట్ల మెజార్టీ లక్ష్యంగా కార్యకర్తలు పని చేస్తున్నారని శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు గర్ల తిరుమలేష్ అన్నారు. శనివారం శేరిలింగం పల్లి నియోజకవర్గం పరిధిలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు కాలేదని, బీజేపీ పదేళ్ల కాలంలో చేవెళ్ల పార్లమెంట్ అభివృద్ధికి కృషి చేయలేదని ఆరోపించారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఒక బిసి బిడ్డగా రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ గా ఉన్నప్పుడు జిల్లాలో చేపట్టిన అభివృద్ధి నేటికి సాక్షాత్కారమన్నారు. ఆ తర్వాత పదవి లేకపోయినా సమస్యల పరిష్కారంకోసం 30 ఏళ్ళు గా బీసీ ఎస్సీ ఎస్టీల కోసం ఎన్నో పోరాటాలు చేశారని గుర్తు చేశారు.తనను ఎంపీగా గెలిపిస్తే చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు నిస్వార్ధంగా సేవలను అందిస్తారని తెలిపారు.

# యువత అధిక సంఖ్యలో ఓటింగ్ లో పాల్గొనాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన



**శ్రీకాకుళం, మే 11 (నిఘా న్యూస్):** యువత అధిక సంఖ్యలో ఓటింగ్ లో పాల్గొనాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజిర్ జిలాని సమూన్ యువతకు పిలుపునిచ్చారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అందరూ ఎందుకు ఓటింగ్ లో పాల్గొనాలి అని అంశం పై వీడియో తయారు చేయుట, పోస్టరు రూపకల్పనలకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. ఇందులో వీడియో తయారు చేయుటకు మొదటి బహుమతి రణస్థలం మండలానికి చెందిన రమణరావు కు రెండవ బహుమతి బూర మండలం పాలవలస గ్రామానికి చెందిన జల్లు విశ్వేశ్వరరావు, శ్రీకాకుళం మండలం పి. రోహిత్ కు మూడవ బహుమతి సనపల రిశి, ఫరీద్ పేట గ్రామానికి చెందిన దామోదర సురేష్, జక్కుల పద్మశ్రీ లకు నగదు బహుమతి, మెమోంటో, సర్టిఫికెట్ లు అందజేశారు. పోస్టర్ రూపకల్పనలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతి అందించి మెమోంటో సర్టిఫికెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, హౌసింగ్ పీడీ గణపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

### శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి, మే 11 (నిఘా న్యూస్): కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ, కార్యక్రమలకు ఆకర్షితులై బిఆర్ఎస్,బిజెపి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి చేరుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.అల్విన్ కాలనీ డివిజన్ జై శంకర్ కాలనీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నాయకులు పవన్,శ్రీను కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు నల్ల సంజీవ రెడ్డి,బి.కృష్ణ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారిని జగదీశ్వర్ గౌడ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. సంక్షేమ ఫలాలు పేదలకు అందే విధంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విలీన మండలాల్లో కూటమి అభ్యర్థుల పర్యటన



**ఏటపాక, మే 11 (నిఘా న్యూస్):** అరుకు ఎంపీ అభ్యర్థి కొత్తపల్లి గీత రంపచోడవరం ఎంఎల్ఏ అభ్యర్థి మిరియాల శిరీష శనివారం విలీన మండలాల్లో పర్యటన చేశారు. రేఖపల్లి కూనవరం ముగించుకొని ఎటపాక మండలం తోటపల్లి సెంటర్లో కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గిరిజన ప్రాంతంలో అనంతబాబు ఆగడాలు మితిమీరాయని మహిళా ఎమ్మెల్యేను అడ్డుపెట్టుకొని ఈ ప్రాంతాన్ని దోచుకుంటున్నాడని విమర్శలు గుప్పించారు. అధికారంలోకి రాగానే అనంతబాబు గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. వైసిపి ప్రభుత్వంలో ఎంఎల్ఏ ఎంపీ ఎప్పుడైనా మీ సమస్యలు పట్టించుకున్నారా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైనా ముంపు మండలాలను పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలపై వైకాపా ప్రభుత్వ హామీ ఇచ్చి నిర్వాసితులను మోసం చేశారని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కడ జరగలేదని విమర్శించారు. జగన్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. మేము విజయం సాధించిన తర్వాత ముంపు మండలాల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, మండల అధ్యక్షులు పుట్టి రమేష్, కిలారి వెంకటేశ్వరరావు, మల్లేశ్వరరావు బాచినేని శ్రీకాంత్, వల్లభనేని చందు, ముప్వా శీను తదితర నాయకులు పాల్గొన్నారు.

# భువనగిరిలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం



**వలిగొండ, మే 11 (నిఘా న్యూస్):** వలిగొండ మండల కేంద్రంలో ఈ నెల 13 న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో రోడ్డు షో నిర్వహించి ఇంటింటికి ప్రచారం నిర్వహించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎంతో కృషిచేస్తుందని, పేదలకోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేశారని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రాష్ట్రాన్ని కూడా ఎంతో అభివృద్ధి చేస్తుందని అన్నారు. భువనగిరి ఎంపీగా చామల కిరణ్ కుమార్ రెడ్డి ని ఆదరించి అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ పాశం సత్తి రెడ్డి, వాకిటి అనంతరెడ్డి, పల్లెర్ల రాజు,బోళ్ల శ్రీనివాస్, పబ్బు ఉపేందర్ బోస్, బత్తిని సహదేవ, కంకల కిష్టయ్య, ఎమ్మె లింగ స్వామీ పల్లెర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాల కాంగ్రెస్ కు ఓటు వేసి మోసపోకండి



### తెలంగాణ దేశానికి దిక్సూచి: ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి, మే 11 (నిఘా న్యూస్):** అబద్ధాల హామీలు ప్రజలకు చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి నిత్యం ప్రజలను అయోమయం చేస్తుందని, మాయ మాటల కాంగ్రెస్ పార్టీ నమ్మి ఓటు వేయకూడదని స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. శనివారం స్థానిక రెడ్లాస్ హెటల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తో ఎన్నికల ప్రచారం ముగియనున్నదని మెదక్ ప్రజలు ఆలోచించి మంచి నాయకుడు విద్యా వంతుడు బి అర్ ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి తమ విలువైన ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఉద్యమాల గడ్డ మెదక్ గడ్డ తెలిపారు. కోట్లడి తెచ్చుకున్న తెలంగాణను అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఘనత బి అర్ ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందని తెలిపారు. చదువు కున్న వ్యక్తి పార్లమెంట్ వెళ్లిన కేంద్ర ప్రభుత్వంతో కోట్లడి నిధులు తెచ్చి మెదక్ అభివృద్ధి చేస్తారని అన్నారు. నిరుపేద ప్రజల కోసం 100 కోట్ల స్వంత నిధులతో పి వి అర్ ట్రస్టు ఏర్పాటు చేసి సేవలు అందించడం గొప్ప నిర్ణయమని తెలిపారు. ఒక్క రూపాయి చార్జితో పేదల వివాహాల కోసం ఫక్షన్ హాల్స్ ఏర్పాటు చేస్తారని అన్నారు. పేదల సంక్షేమం కోసం పాటు పడే ఎంపి అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి అని తెలిపారు. మెదక్ పార్లమెంటులో బి అర్ ఎస్ అభ్యర్థిని రెండు లక్షల మెజారిటీ తో గెలువ నున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ నాయకులు నరహరి రెడ్డి కసాల బుచ్చి రెడ్డి నాగరాజ్ గౌడ్ మామిళ్లా రాజేందర్ వెంకటేశ్వర్లు అత్మకూర్ నగేష్ డా. శ్రీహరి నాని తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపిడిఓ



**లోకేశ్వరం, మే 11 (నిఘా న్యూస్):** మండలంలోని రాజురా గ్రామంలో పోలింగ్ కేంద్రాలను శనివారం ఎంపిడిఓ సాల్మాన్ రాజ్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్తు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, తదితర వసతుల విషయమై పరిశీలన చేశారు. ఎన్నికలకు మరికొంత సమయం ఉన్నందున కలెక్టర్ ఆదేశానుసారం కేంద్రాల్లో వసతి సౌకర్యాలను పరిశీలిస్తున్నామన్నారు. ఆయనతో పాటు కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్,గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



**వలిగొండ, మే 11 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజి ఎమెల్సీ పూల రవీందర్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలలో పెండింగ్ లో ఉన్న డి ఏ మంజూరు చేయాలని, టెట్ కు సంబంధం లేకుండా ప్రమోషన్ లు, బదిలీలు చేయాలని, పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి ఉపాధ్యాయులకు న్యాయం చేస్తానని అన్నారు.

## అదిలాబాద్ నుండి ఆత్రం సక్కును గెలిపించండి



**లోకేశ్వరం, మే 11 (నిఘా న్యూస్):** మండలంలోని నగర్, పుష్పూర్ బిలోలి,ఎడ్డూర్, పొట్టి పెల్లి,గ్రామంల్లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఎన్నికల ప్రచారం భాగంగా ఉపాధి హామీ కూలీలు వద్దకు వెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వం చేసినటువంటి సంక్షేమ పథకాల గురించి కూలీలకు వివరించారు గత పది సంవత్సరాల అభివృద్ధి ని చూసి కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి ఆత్రం సక్కుని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కెసిఆర్ గ్రామాలను ఎంతో అభివృద్ధి చేశారని ఈ సందర్భంగా తెలియజేశారు. మళ్లీ కెసిఆర్ అధికారంలోకి రావాలన్నా అదిలాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు ని కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కోరారు ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్ గడ్డం శ్రీనివాస్ రావు, ప్రభాకర్ రావు, ముస్తఫా సాయ రెడ్డి సుధాకర్, లక్ష్మణ్, బండి సాయినాథ్, అర్వ ముత్యం దినకర్, రమేష్, సుధాకర్ నరేష్ అనీల్, వినోద్ పాల్గొన్నారు.

## బిజెపి అభ్యర్థి గోడం నాగేష్ ను గెలిపించాలి



**లోకేశ్వరం, మే 11 (నిఘా న్యూస్):** మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలోని ఉపాధి హామీ పని వద్ద వెళ్లి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఈవీఎం మిషన్లో మూడవ నెంబర్ గోడం నగేష్ బాజాపా అభ్యర్థికి ఓటు వేసి మూడవసారి నరేంద్ర మోడీ ని గెలిపించుకోవాలని ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలింగ్ బూత్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్, బీజేపీ కార్యకర్తలు మనోజ్, వినోద్,సాయికుమార్, రాజు, భరత్ గౌడ్,గంగాధర్, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపురంలో కాంగ్రెస్ విస్తృత ప్రచారం



**పెబ్బేరు, మే 11 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా అవ్వ హస్తం గుర్తుకు ఓటు వేసి నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవిని గెలిపిస్తే నాగర్ కర్నూల్ పార్లమెంట్ ని, వనపర్తి నియోజవర్గాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో మరింత అభివృద్ధి చేసుకుందామని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవికి మద్దతుగా శనివారం కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి ఎంపీగా మల్లు రవిని గెలిపించుకోని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం అంటూ ప్రచారం చేశారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా వరి కొనుగోళ్లు

## నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**నిర్మల్, మే 11 (నిఘా న్యూస్):** ధాన్యం కొనుగోలు లో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శనివారం దిలవార్పూర్ మండల కేంద్రంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి కొనుగోలు ప్రక్రియ నిరంతరం జరగాలని ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. రైతులు ఎండల నుంచి ఉపశమనం పొందేందుకు త్రాగునీరు, టెంట్లు ఉండేలా చూడాలని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకే రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులకు సరిపడినన్ని టార్పాలిన్లను, గన్నీ బ్యాగ్స్ అందుబాటులో ఉంచాలని, మరిన్ని రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సకాలంలో మిల్లులకు పంపాలని ఆదేశించారు.అవసరమైతే ధాన్యం తరలింపునకు అదనపు లారీలు ఏర్పాటు చేయాలన్నారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యపు



వివరాలను ట్యాబ్ ఆన్ లైన్ లో నమోదు చేయాలని ధాన్యపు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. రైతులంతా కచ్చితంగా ప్యాడి క్లీనింగ్ మిషన్ల ద్వారా ధాన్యాన్ని శుభ్రపరచిన తర్వాత మాత్రమే అమ్మేలా చూడాలన్నారు. వరి కొనుగోలు కేంద్రం వద్ద గల తూకపు యంత్రాలు, ప్యాడి క్లీనింగ్ యంత్రాలు, తేమ యంత్రాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం దిలవార్ పూర్ ఉన్నత పాఠశాల లోని 282, 288 నంబరు పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. పోలింగ్ కేంద్రంలో గల విద్యుత్, ర్యాంప్, ఫర్నిచర్, మరుగుదొడ్ల వంటి సౌకర్యాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల అధికారులకు సంబంధించిన ఫోన్ నెంబర్లతో వివరాల సమాచారపు పోస్టర్లను అతికించాలని ఆదేశించారు. ఈ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న మరమ్మత్తుల పనులను పరిశీలించారు. నిర్దేశిత గడువులోపు పనులన్నీ పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. మరుగుదొడ్లకు జరుగుతున్న మరమ్మత్తు పనులను కలెక్టర్ పరిశీలించి అధికారులకు సూచనలు జారీ చేశారు. ఆ తర్వాత దిలవార్ పూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో గల వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చూడాలన్నారు. రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రైతుల నుంచి ధాన్యాన్ని కొన్న వెంటనే మిల్లులకు తరలించాలని తెలిపారు. ప్రతి రైతు ప్యాడి క్లీనింగ్ మిషన్ల ద్వారా ధాన్యాన్ని శుభ్రపరిచే విధంగా చూడాలన్నారు. వరి కొనుగోలుకు సంబంధించిన వివరాలను కచ్చితంగా ట్యాబ్ లో ఎంట్రీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయిస్ డిఎం శ్రీకళ, తహసిల్దార్ స్వాతి, రెవిన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలకు తూట్లు

## చోద్యం చూస్తున్న అధికారులు

## యదేచ్ఛగా నగదు మద్యం పంపకాలు

**దమ్మపేట, మే 11 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికలవేళ సైలెంట్ మోడ్ అమల్లో ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లో రాజకీయ పార్టీ నాయకులు ఓటర్లను ప్రలోభ పెడుతున్నారు. ఒక్కొక్క ఓటరకు మద్యం, నగదును ఆశ చూపి ఓటర్లను ప్రలోభ పెడుతున్నారు, పట్టపగలే నడిరోడ్లపై ఓటర్లకు నగదు పంపిణీ చేస్తున్న అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది, ముందస్తుగానే ఎన్నికల వేళ విధులు నిర్వహిస్తున్న అధికారులను రాజకీయ నాయకులు తమ మాటలతో, చేతివాటంతో సంతృప్తి కల్పించి, గ్రామ మరియు పట్టణంలో ఓటర్లకు యదేచ్చగా మద్యం నగదును ప్రలోభ పెడుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి, గత రెండు రోజులుగా నియోజకవర్గంలో యదేచ్చగా మద్యం నగదును ఓటర్లకు పంపిణీ చేస్తున్న సరే అధికారులు ఎవరూ కూడా ఇప్పటివరకు ఒక్క కేసు కూడా నమోదు చేయకపోవడం పలు ఆలోచనలకు తావిస్తోంది. ఖమ్మం హైదరాబాదు నుంచి పార్లమెంట్ అభ్యర్థుల వ్యక్తిగత సహాయకులు నియోజకవర్గాల్లో స్థానిక రాజకీయ నాయకులతో కలిసి ఓటర్లకు నగదు మధ్యాహ్నం




పంపిణీ చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనాప్పటికీ పోలీస్ రెవిన్యూ ఎలక్షన్ స్క్వాడ్ అధికారులు ఓటర్లకు మద్యం నగదు పంపిణీ అరికట్టలేకపోతున్నారని, ఎన్నికలు సజావుగా సాగే అవకాశంకు తూట్లు పొడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# వైభవంగా శ్రీ భద్రకాళి కళ్యాణ మహోత్సవం

**వరంగల్, మే 11 (నిఘా న్యూస్):** కాకతీయుల రాజధాని ఏకశిలా నగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు శనివారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం నిత్యాహ్నికం నిర్వహించి చతుస్థానార్చన జరిపి ఉదయం అమ్మవారిని మకర వాహనంపై సాయంకాలం చంద్రప్రభ వాహనంపై ఊరేగింపు జరిపారు. భవసాగరంలో కొట్టుమిట్టాడుతున్న జీవులను కోరికలు పట్టి పీడిస్తూంటాయని మకర వాహనం మీద సేవింప బడుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల ఈ సంసార సాగరం నుండి తరింపబడతామని అలాగే మన మనస్సును ప్రేరేపిస్తాడు చంద్రుడు. చబడనానికి ప్రతీక చంద్రుడు. చంద్రప్రభ వాహనం మీద సేవింపబడుతున్న అమ్మవారిని దర్శించడం వల్ల మనస్సుకు స్వాంతన లభిస్తుంది. స్వాంతచిత్తుడైన జీవుడికి సాధనలో సంపత్తి కలిగి



ఇహపర సౌఖ్యాలతో వర్ధిల్లుతాడని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. కార్యక్రమాలకు ఉభయదాతలుగా గ్రేటర్ ఉమ్మడి వరంగల్ జిల్లా పెరిక కుల సంఘం వ్యవహరించారు. శనివారం నిర్వహించిన పూజలలో గ్రేటర్ జిల్లా అధ్యక్షులు ప్రొఫెసర్ వడ్డె రవీందర్, గౌరవ అధ్యక్షులు దిడ్డి సరేందర్, రాష్ట్ర వికలాంగుల ఫైనాన్స్ కార్పోరేషన్ అధ్యక్షులు ముత్తినేని వీరయ్య వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కాశీవాసి లక్ష్మీనారాయణ గురూజీ అతిథులుగా పాల్గొన్నారు. పెరిక కుల రాష్ట్ర నాయకులు అవ రాధాకృష్ణ, డా.సంగని మల్లేశ్వర్, చింతం లక్ష్మినారాయణ, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ వైస్ చైర్మన్ అల్లం రాజేష్ వర్మ కార్యక్రమ నిర్వాహకులు పోతరాజు రాజేశ్వర్, బేర శంకర్,బొలుగొడ్డు శ్రీనివాస్, డా.లక్ష్మణ్, చుంచు కట్టమల్లు, చింతం యాదగిరి, పరపతి సంఘ అధ్యక్ష కార్యదర్శులు బెడిదె అనిల్ కుమార్, దొంగరి శ్రీనివాస్ తదితరులనేకమంది జిల్లా రాష్ట్ర పెరిక సంఘ నాయకులు పాల్గొన్నారు. పూజానంతరం అతిథులకు సన్మానం చేశారు. ఆలయానికి విచ్చేసిన అశేష భక్త జనావళికి దాదాపు వెయ్యి మందికి పెరిక కులసంఘం వారు అన్నప్రసాద వితరణ చేశారు.

# మహిళలపై.. అత్యాచారాలను పట్టించుకోని ప్రభుత్వం

- బడా బాబులకు అండగా బిజెపి
- బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగం రద్దు
- బిజెపి ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తుంది
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పట్టణ కూలీలకు సైతం ఉపాధి హామీ
- మహిళలకు నెలకు రూ. 8వేల 5 వందలు
- ప్రియాంక గాంధీ



**తాండూరు, మే 11 (నిఘా న్యూస్):** బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బడా బాబుల కే ఆదాయం చేకూర్చారని ప్రియాంక గాంధీ నరేంద్ర మోడీపై ఫైర్ అయ్యారు. బిజెపి పాలనలో నిరుపేదలు నష్టపోయారని బిజెపి ప్రభుత్వం పై మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండూరు పట్టణ కేంద్రంలోని విలేమున్ పాఠశాల ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి అధ్యక్షతన జన జాతర సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా ప్రియాంక గాంధీ చప్పట్లతో సభను హోరెత్తించారు. వారు సభను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం ప్రజలతో తనకు అవినాభావ సంబంధం ఉందని తెలిపారు. తెలంగాణ ప్రజలు ఎమ్మెల్యే ఎన్నికలలో సహకరించినట్లు ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సహకరించాలని ప్రజలతో కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేద ప్రజలకు ఆర్థికంగా ఆదుకోవడంతో పాటు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని ప్రజలకు భరోసా కల్పించారు. మహిళలకు నెలకు రూ 8వేల 5వందలు ఇవ్వడం జరుగుతుందన్నారు. సంవత్సరానికి తప్పనిసరిగా లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందని మహిళలకు విశ్వాసం కల్పించారు. బిజెపి పాలనలో సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పన్ను శాతం పెరిగిందని పేర్కొన్నారు. చిరు వ్యాపారులకు బిజెపి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసిందని వెల్లడించారు. నోట్ బందితో ప్రజలు ఆర్థికంగా వెనుకబడ్డారన్నారు. ఇప్పటివరకు ఆర్థికంగా కోలుకోలేరనే విషయాన్ని సభాముఖంగా గుర్తు చేశారు. బిజెపి పాలనలో ప్రాజెక్టుల అభివృద్ధి నిలిచి పోయిందన్నారు. సంక్షేమ పథకాల మాట ఎత్తడం లేదని దుయ్యబట్టారు. కర్మాగారాలు ఇప్పటివరకు ప్రారంభం కాలేదని బిజెపి ప్రభుత్వం పై ఘాటుగా ఫైర్ అయ్యారు. 70 కోట్ల మంది నిరుద్యోగులుగా జీవనం సాగిస్తున్నారని పునరుద్ధరించారు. మహిళలు అత్యాచారానికి గురైతే బిజెపి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు.

---



సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పద్మారావు గౌడ్ కు మద్దతుగా పార్టీ కార్యకర్తలు అంబర్ పేట నియోజకవర్గం లో శనివారం బైక్ ర్యాలీని నిర్వహించారు. అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ఇంచార్జి దాసోజు శ్రవణ్, పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. నింబోలిఅడ్డాలో ప్రారంభమైన బైక్ ర్యాలీ కాచిగూడ, గోల్నాక, అంబర్పేట్, బాగ్ అంబర్పేట్, నల్లకుంట డివిజన్ల మీదుగా సాగింది.

*-కాచిగూడ, మే 11 (నిఘా న్యూస్):*

## కాంగ్రెస్ ను గెలిపించాలని బొల్లి స్వామి ప్రచారం



**జూలపల్లి, మే 11 (నిఘా న్యూస్):** జూలపల్లి మండల కేంద్రంలో పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొల్లి స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి ఓట్లు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో చొప్పదండి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బక్కయ్య కుటుంబాన్ని పరామర్శించిన స్నేహలత



**ధర్మపురి, మే 11 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం గోపాలరావుపేట గ్రామంలో ఇటీవల ఆటో బోల్తపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిన జంగిలి బక్కయ్య కుటుంబాన్ని శనివారం ఎంఎల్ ట్రస్ట్ చైర్మన్ కొప్పుల స్నేహలత పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.బక్కయ్య కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చైర్మన్ స్నేహలత అందజేశారు.వారి వెంట బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన ఆరెగూడెం యువకులు



**మోత్కూరు, మే 11 (నిఘా న్యూస్):** మోత్కూర్ మున్సిపాలిటీ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మినరసింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్ర గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఆరెగూడెం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు బచ్చలకూరి సాగర్,గడ్డం చంద్రయ్య,జిట్ట బిక్షమయ్య, దాసరి చంద్రయ్య,పత్తేపురం నర్సయ్య కాంగ్రెస్ పార్టీలోకి స్వచ్ఛందంగా చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరెగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం సోమ నర్సయ్య,గ్రామ పెద్దలు,మండల నాయకులు గడ్డం లక్ష్మయ్య, జంగా నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం



**వలిగొండ, మే 11 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం నర్సాయిగూడెంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరోగ్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తుమ్మల శ్రీనివాస్ స్థానిక ఎంపిటిసి పసల జ్యోతి గ్రామ మాజీ తాజా సర్పంచ్ తుమ్మల దామోదర్ సౌజన్యంతో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పసల జ్యోతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేశామని రేపు ఆగస్టు 15 వ తేదీన సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విన్సెంట్ తుమ్మల సంతోష్ జోజప్ప నిఖిల్ బాలశౌరి కాటం మంజుల క్రాంతి పసల శ్రీదేవి ఆరోగ్యం జాద్ కాటా తదితరులు పాల్గొన్నారు.

---



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని బూత్ నంబర్ 411, 425 బూతులో జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు చెంచల శివకుమార్, రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు ఏనుగుల లక్ష్మయ్య, బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించాలని శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ స్లిప్పులను కూడా పంచిపెట్టారు.

*-బోడుప్పల్, మే 11 (నిఘా న్యూస్):*

## ఆకుల కుటుంబానికి 15 వేల సాయం



**అడ్డగూడూరు, మే 11 (నిఘా న్యూస్):** అడ్డగూడూరు మండలం డి రావాక గ్రామంలో ఇటీవల అకస్మాత్తుగా కడుపునొప్పితో మృతి చెందిన ఆకుల నర్సయ్య కుటుంబన్ని పరామర్శించి వారి చిత్రపటానికి నివాళులర్పించి 15 వేల రూపాయలను కృషియూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కృషి యూత్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ముక్కాముల లింగమల్లు మొల్కాపూరి ప్రశాంత్ ప్రశాంత్ భూపతి నరేష్, ముక్కామల రాజు తదితర సభ్యులు ఉన్నారు.

## అమీనాబాద్ లో బిఆర్ఎస్ ప్రచారం

### గ్రామ శాఖ అధ్యక్షులు రామినేని పూర్ణచంద్రరావు



**కోదాడ, మే 11 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి పోటీ చేస్తున్న సందర్భంగా బి ఆర్ యస్ పార్టీ కారు గుర్తు కు మీరు ఓటు వేసి గెలిపించాలి అని కోరుకుంటూ ఇంటి ఇంటికి తిరిగి గ్రామ నాయకులు ప్రచారం చేస్తున్నారు.మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు రామినేని పూర్ణచంద్రరావు చిత్తలూరి సుధాకర్ మేళ్లచెరువు వెంకటేశ్వర్లు సూర్యం కానుకుర్తి రామయ్య గోపి రామినేని చిన్న వెంకయ్య నల్ల మాద.గురవయ్య హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## సాంబార్ లో రబ్బర్ బ్యాండ్

### బతుకమ్మ కుంట

### ధ్రువ్ ఎలైట్ హోటల్ లో ఘటన



**అంబర్ పేట్, మే 11 (నిఘా న్యూస్):** అంబర్ పేట బతుకమ్మ కుంటలోని ధ్రువ్ ఎలైట్ హోటల్ లో భోజనం చేస్తుండగా సాంబార్ లో రబ్బర్ బ్యాండ్ దర్శనమిచ్చింది. ప్రవీణ్ శనివారం మధ్యాహ్నం తోటి మిత్రులతో కలిసి ధ్రువ్ ఎలైట్ హోటల్ లో భోజనం చేశారు. ఆయన అన్నంలో సాంబార్ వేసుకుంటుండగా అందులో రబ్బర్ బ్యాండ్ కనిపించింది. ఈ విషయాన్ని గమనించిన ప్రవీణ్ అక్కడి సిబ్బందికి రబ్బర్ బ్యాండ్ ను చూపించగా,ఇది మామూలేనని పక్కకు తీసి తినమంటూ ఉచిత సలహా ఇచ్చారు. దీంతో ప్రవీణ్ , హోటల్ సిబ్బందికి మధ్య వాగ్వి వాదం జరిగింది. ఈ విషయాన్ని ప్రవీణ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పేరుందినా హోటల్లో తయారుచేసిన భోజనంలో రబ్బర్ బ్యాండ్ దర్శనమివ్వడం, దానిపై సిబ్బంది దురుసుగా మాట్లాడడం చర్చనీయాంశమైంది.

# రేవంత్ రెడ్డి నా శిష్యుడే కానీ మోసగాడు

- కడియం శ్రీహరికి రాజకీయ భిక్ష పెట్టింది నేనే
- ఎమ్మెల్యే యశస్విని ఏడ్చి ప్రజల సానుభూతి పొందింది
- వచ్చే ఎన్నికల్లో నేనే ఉద్యమకారుల హక్కులు కాపాడాలంటే టిఆర్ఎస్ ను గెలిపించాలి

**పాలకుర్తి, మే 11 (నిఘా న్యూస్):** పాలకుర్తి మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ సభ నిర్వహించారు, రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ప్రశ్నించే గొంతులను పార్లమెంట్ కు పంపిద్దామని, వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ మహిళలకు 2500 ఇచ్చిందని రాహుల్ గాంధీ అంటున్నాడు. 2500 తీసుకున్న వారు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి, రానివారు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయండి,100 కాదు 200 రోజులైనా హామీలు అమలు కాలేదు. కాంగ్రెస్ వాళ్లు దేవుళ్ల మీద ఒట్లు వేసి బతుకుతున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ" కెసిఆర్ ఉన్నప్పుడు రైతులకు 24 గంటల కరెంట్ అందించారు. కాంగ్రెస్ వచ్చాక కరెంటు కోతలు మొదలయ్యాయి, సీఎం రేవంత్ రెడ్డి రైతులకు మోసం చేశాడని ధ్వజమెత్తారు. ప్రతి సభ్యుడు నేనే ఎంపీ అభ్యర్థిగా పని చేయాలి. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో గ్రామాలు వెలుగులోకి వచ్చాయి, రైతులు బాగుపడ్డారు, వ్యవసాయం పండగ అయ్యింది. వెనుక పడిన వర్గాలు వెలుగులోకి వచ్చినాయి. బీఆర్ఎస్ పార్టీ సభ్యులు ప్రతి ఒక్క ఇళ్ళు తిరిగి మన ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలను వివరించాలి. కెసిఆర్ చేసిన ప్రతి పని ప్రతి ఒక్క ఓటరుకు తెలిసేలా ప్రచారం చేయాలి. గతం లో మంచిగా ఉన్న రాష్ట్రం ఈ నాలుగు నెలల లోనే ఎలా కింద మీద అయ్యిందో వివరించాలి. ఈ కాంగ్రెస్ పార్టీ చేసిన అవాస్తవ వాగ్దానాలను తిప్పి కొట్టి, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలు ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి. బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయించి మన అభ్యర్థి ని గెలిపించే బాధ్యత మీది అన్నారు, బీఆర్ఎస్ గెలిస్తేనే కాంగ్రెస్ గారంటీలను అమలు చేయిస్తుంది, బిజెపి కూడా తెలంగాణకు అన్యాయం చేస్తే నిలదీస్తుంది పాలకుర్తి ప్రజలను చూస్తే నాకు దుఃఖం వస్తుంది.




పాలకుర్తి నీ అభివృద్ధి చేస్తే నన్ను ఓడించారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే కాంగ్రెస్ వారిని ఉరికిస్తం బీజేపీ కాంగ్రెస్ పార్టీల అభ్యర్థులకు ప్రజలు ఓట్లు వేస్తే మురికి కాలువలో వేసినట్లే కడియం శ్రీహరి నీకు రాజకీయ భిక్ష పెట్టింది నేను ఆరూరి రమేష్ అవినీతి పరుడు,భూ కబ్జా దారుడు ఇక్కడి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఏడ్చి ప్రజల సానుభూతి తో పాలకుర్తిలో గెలిచింది. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చింది కేసిఆర్ తండాలను పంచాయతీలుగా చేస్తే నన్ను ఓడించారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నా శిష్యుడే అబద్దాల కోరు,మోస గాడు రేవంత్ రెడ్డి కేసీఆర్ 200 రూపాయల పెన్షన్ ను రెండు వెల రూపాయలు చేసిండు రైతులకు రుణ మాఫీ రెండు లక్షలు ఆరు నెలల్లోపే రేవంత్ రెడ్డి సర్కార్ కూలిపోతుంది. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిన ఎమ్మెల్యే లను ఊళ్ళల్లో తిరుగనియ్యకండీ మా పార్టీ కార్యకర్తల్ని ఇబ్బందులకు గురి చేస్తే నేనే పోలీస్ స్టేషన్ కు వచ్చి ధర్నా చేస్తాను అధికారం ఎవరికీ శాశ్వతం కాదు అధికారులు చిత్త శుద్ధి తో పని చేయాలి. అన్ని సర్వేలు మనకే మద్దతుగా ఉన్నాయి. బీఆర్ఎస్ పార్టీ నాయకులకు అండగా ఉంటా నాకు నామినేటెడ్ పదవి వద్దు నేను మళ్ళీ పాలకుర్తి నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచి వస్తాను పాలకుర్తి ప్రజలార ఒక్క సారి ఓటు వేసే ముందు ఆలోచించండి. ఈ ఎన్నిక రాజకీయ ద్రోహులకు ఒక నిఖార్సైన తెలంగాణ ఉద్యమ కారుడికీ మధ్య జరుగుతుంది. ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి సుధీర్ కుమార్ కు పాలకుర్తి నుండి భారీ మెజారిటీ ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ఎమ్మెల్సీ మాజీ స్పీకర్ మధుసూదనాచారి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో బీజేపీ బైక్ ర్యాలీ



**పాలకుర్తి, మే 11 (నిఘా న్యూస్):** భారతీయ జనతా రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం పాలకుర్తి మండల కేంద్రంలో మండల శాఖ అధ్యక్షుడు దుంపల సంపత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో మండల నాయకులు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంఛార్జి లేగ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం అగ్రగామిగా ఉండాలంటే భారతీయ జనతా పార్టీని ,వరంగల్ లోక్ సభ అభ్యర్థి అరురి. రమేష్ ను గెలిపించుకోవాలని కోరారు. ఈ ర్యాలీలో మాజీ మండల అధ్యక్షులు కమ్మగాని శ్రీకాంత్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రామారావు,మండల ప్రధాన కార్యదర్శి పెనుగొండ సోమేశ్వర్, మారం రవి, మండల ఉపాధ్యక్షులు కమ్మగాని నగేష్ పట్టణ అధ్యక్షులు పబ్బా,సంతోష్ మండల సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కెసిఆర్ ని వదలం కారుని మరువం

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**చిలుకానగర్, మే 11 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ గీత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చిల్కానగర్ డివిజన్ ల పార్లమెంట్ ఎలక్షన్ చివరి రోజు శనివారం ప్రచారంలో భాగంగా 500 బైక్లతో భారీ బైక్ ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు 500 బైక్లతో ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగింది, ఈ ర్యాలీకి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు విచ్చేసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ర్యాలీలో పాల్గొనడం కార్యకర్తలకు ఎంతో ఉత్సాహాన్ని నింపింది. చిలుకా నగర్ చౌరస్తా నుండి ఆదర్శనగర్ మీదుగా ఉప్పల్ మండే మార్కెట్ హనుమాన్ టెంపుల్ నుండి లిటిల్ ఫ్లవర్ కాలేజ్ వెనకాల నుండి పిస్తా హౌస్ చౌరస్తా నుండి కళ్యాణ్ పురి బ్యాంక్ కాలనీ వార్డు కార్యాలయం నుండి చిల్కానగర్ మర్రిచెట్టు ప్రాంతం నుండి శివాలయం మీదుగా బొడ్రాయి నుండి మళ్లీ చిల్కానగర్ చౌరస్తా వరకు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి , ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నాయకులు , కార్యకర్తలు బ్రహ్మాండంగా ఎలక్షన్ ప్రచారం చేశారని, డివిజన్ ప్రజలు కూడా ఎంతో ఆప్యాయంగా మేము కచ్చితంగా కారు గుర్తుకే ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డి ని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపిస్తామని చెప్పారని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చిల్కానగర్ డివిజన్ కుటుంబ సభ్యులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# మోత్కూరులో కాంగ్రెస్ భారీ ర్యాలీ



**మోత్కూరు, మే 11 (నిఘా న్యూస్):** భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును కోరుకుంటూ శనివారం మోత్కూరు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన ర్యాలీని తొలుత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనర్సింహా రెడ్డి తదితరులు పూజలు నిర్వహించి ర్యాలీ ప్రారంభించారు.అనంతరం ర్యాలీ ప్రారంభమై పాత బస్టాండ్,అంబేద్కర్ చౌరస్తా, ఇందిరానగర్, అంబేద్కర్ చౌరస్తా,వడ్డెర కాలనీ, పద్మశాలి కాలనీ,డ్రైవర్స్ కాలనీ,సుందరయ్య కాలనీ మీదుగా పాత బస్టాండ్ నుంచి జంగాల కాలనీ,కొత్త బస్టాండ్,మండల పరిషత్ కార్యాలయం,కాశవాడ, కొండగడప, బుజరాపురంలలో ఈ ర్యాలీ సాగించారు.ఈ ర్యాలీలో వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, కౌన్సిలర్లు పురుగుల వెంకన్న,వనం స్వామి, కూరేళ్ల కుమార్ తో పాటు పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు చింతల విజయభాస్కర్ రెడ్డి, పన్నాల శ్రీనివాసరెడ్డి, కారుపోతుల వెంకన్న గౌడ్, బద్దం నాగార్జున రెడ్డి, మలిపెద్ది మల్లారెడ్డి,ఆకుల రవి, వీరస్వామి, అంబటి విజయకుమార్, మోహన చార్యులు, ఎర్రబెల్లి యాదయ్య,లెంకల వేణు, అన్నెపు పద్మ, సిపిఐ మండల కార్యదర్శి వెంకట్, పట్టణ కార్యదర్శి మల్లేష్, లక్ష్మీనరసయ్య, అశోక్, తదితరులు పాల్గొన్నారు. జంగాల కాలనీ నుంచి నాగరాజు, సుదర్శన్, అబ్బ సాయిలు, రమేష్, సిపిఐ నుంచి బందారపు నరసయ్య పి.జాన్, పి.భాస్కర్, బిక్షం, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## కడపలో భారీ ఉక్కు పరిశ్రమ "సేల్" ఆధ్వర్యంలో నిర్మించాలి

- కడప రాహుల్, షర్మిల బహిరంగ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.




**కడప, మే 11 (నిఘా న్యూస్):** 2024 మే 11వ తేదీ శనివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, కడప స్థానిక బిల్డప్ సర్కిల్, పుత్త గ్రౌండ్లో, కడప పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై.ఎస్.షర్మిల రెడ్డి గెలుపును కాంక్షిస్తూ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ దేశ నేత రాహుల్ గాంధీ "బహిరంగ సభ"లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ... నేటి "ఇండియా వేదిక" ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశ నేత రాహుల్ గాంధీ, కడప పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై.యస్.షర్మిల రెడ్డి గెలుపును కాక్షిస్తూ కడప నడివోడ్డులో ఏర్పాటు చేసిన "బహిరంగ సభ" విజయవంతం కావాలని, ఈ బహిరంగ సభ కు కడప జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజలకు సిపిఎం కడప జిల్లా కమిటీ తరపున అభినందనలు తెలియజేశారు. కడప పార్లమెంటు సభ్యురాలుగా వై.ఎస్.షర్మిలమ్మ అర్హతను కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని, సిపిఎం పార్టీ సమర్థిస్తోందని, ఈ నిర్ణయాన్ని ఎవరు ప్రశ్నించలేరని, కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా అర్హురాలుగా గుర్తించి వై.ఎస్.షర్మిలమ్మను పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలుగా, కడప పార్లమెంటు సభ్యురాలుగా ప్రకటించిందని, ఇది కడప జిల్లా ప్రజలకు ఉపయోగకరమైన నిర్ణయమేనన్నారు. కడప జిల్లాకు కాంగ్రెస్ పార్టీ అఖిలభారత చీఫ్ రాహుల్ గాంధీ రావడం ఇక్కడి జిల్లా ప్రజల సమస్యలు తెలుసుకోవటానికి, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయడానికి అవకాశంగా సిపిఎం భావిస్తుందని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి నిధులు, కడపలో భారీ ఉక్కు పరిశ్రమ కేంద్ర ప్రభుత్వ "సేల్" ఆధ్వర్యంలో నిర్మాణానికి "ఇండియా వేదిక" కేంద్రలో అధికారంలోకి రాగానే కృషి చేయాలని, కడప జిల్లా ప్రజల పక్షాన సిపిఎం, కాంగ్రెస్ పార్టీని కోరుతోందని తెలిపారు. రాయలసీమ ప్రాంతం దేశంలోనే తీవ్రమైన కరువు పీడిత ప్రాంతమని, ఇక్కడి ప్రజల త్రాగునీటి, సాగునీటి అవసరాలకున్న ఏకైక అవకాశం కృష్ణ, తుంగభద్ర నదుల నీటి సౌకర్యం ఒక్కటే ఉందన్నారు. ఈ నదుల నీటి వనరులు స్థిరీకరించి ఈ ప్రాంత పోలాలకు మళ్లించాలని కోరారు. తెలుగుగంగలో అంతర్భాగమైన బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ పూర్తి చేయి నాలుగు దశాబ్దాలు గడిచిపోయిన, ఇప్పటికీ పంట కాలువలు, పిల్ల కాలువలు పూర్తి కాలేదని, ప్రధాన ఆనకట్ట నెర్రలు చీలుతోందని, కాంక్రీట్ కట్ట నిర్మాణానికి నిధులు విడుదల చేయడం లేదని గుర్తు చేశారు. గాలేరు నగరి అంతర్భాగమైన రిజర్వాయర్లు పూర్తికి నిధులు కేటాయించాలని, కే.సీ.కెనాల్ చివర ఆయికట్టు వరకు సాగునీరు అందించేందుకు కాలువల ఆధునీకరణలు పూర్తి చేసేందుకు నిధులు అవసరమన్నారు. రాజోలు శంకుస్థాపనకే పరిమితమైందని గుర్తు చేశారు. వెలుగొండ కింద బద్వేలు ప్రాంతంలోని కలసపాడు,కాశీనాయన,పోరుమామిళ్లప్రాంతానికినీరు అందించాలన్నారు. కడప జిల్లాలో మూతపడిన చెన్నూరు షుగర్ పరిశ్రమను తెరిపించాలని, పొద్దుటూరు, పోరుమామిళ్లలో ప్రభుత్వ పాల కేంద్రాల పునర్మానం చేయాలని, కడప–బెంగళూరు రైల్వే లైన్ నిదుల కొరతతో అసంపూర్తిగా ఉందని పూర్తి చేయాలని కోరారు. కొప్పర్తి ఇండస్ట్రియల్ ఏరియా, కడప ఇండస్ట్రియల్ ఏరియా అభివృద్ధికి కృషి చేయాలని యువతకు ఉపాధి కల్పించాలన్నారు, కడప నగరానికి శాశ్విత మంచినీటి సౌకర్యం సోమశిల బ్యాక్ వాటర్ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయడం ద్వారా కల్పించాలని కోరారు. కడప జిల్లాలో కలెక్టర్ల ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వ స్థలాలను, ప్రైవేటు వ్యక్తుల అనుభవంలో ఉన్న పేదల భూములను, కబ్జాలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు స్థానిక మండల స్థాయిలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అరాచకాలు సృష్టిస్తున్నారని పత్రికల్లో వస్తున్న వార్తలు చూసి జిల్లాలోని ప్రజలు డబ్బేలెత్తుతున్నారన్నారు.ఈ భూకబ్జా కోర్లపై ల్యాండ్ గ్రాఫింగ్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కడప జిల్లా మతసామరస్యానికి మొదటినుంచి చిహ్నంగా ఖ్యాతి గడించిందన్నారు. మతోన్మాద బిజెపి తో ప్రత్యక్షంగా టిడిపి, జనసేన, పరోక్షంగా వైసిపి అంట కాగాయని, ఈ పార్టీలకు ఎవరికి ఓటు వేసినా, రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి ఓటు వేసినట్లేనని వారందరినీ ఓడించి కాంగ్రెస్, వామపక్ష పార్టీల అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఇంటర్ అడ్మిషన్లకు నోటిఫికేషన్




**ధర్మపురి, మే 11 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం తెలంగాణ ఆదర్శ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్స్ కోసం నోటిఫికేషన్ జారీ అయినట్లు ప్రిన్సిపల్ మన్నెదిన తెలిపారు. 10వ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈనెల 31వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులను కోరారు.ఎంపీసీ, బైపిసి,సిఇసి,ఎంఇసి ఈ నాలుగు గ్రూపులలో ప్రతి గ్రూపులో 40 సీట్లు ఉంటాయని తెలిపారు. **www.tsmod-elschools.com** వెబ్ సైట్ లో దరఖాస్తు లు చేసుకోవాలన్నారు.

## కడపలో ఉక్కు పరిశ్రమను నిర్మించాలి.

### కడప రాహుల్, షర్మిల బహిరంగ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్.



**కడప, మే 11 (నిఘా న్యూస్):** బిల్డప్ సర్కిల్, పుత్త గ్రౌండ్లో, కడప పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై.ఎస్.షర్మిల రెడ్డి గెలుపును కాంక్షిస్తూ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ దేశ నేత రాహుల్ గాంధీ "బహిరంగ సభ"లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు), సిపిఎం కడప జిల్లా నేటి "ఇండియా వేదిక" ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశ నేత రాహుల్ గాంధీ, కడప పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై.యస్.షర్మిల రెడ్డి గెలుపును కాక్షిస్తూ కడప నడివోడ్డులో ఏర్పాటు చేసిన "బహిరంగ సభ" విజయవంతం కావాలని, ఈ బహిరంగ సభకు కడప జిల్లా నలుమూల నుండి వచ్చిన ప్రజలకు సిపిఎం కడప జిల్లా కమిటీ తరపున అభినందనలు తెలియజేశారు. కడప పార్లమెంటు సభ్యురాలుగా వై.ఎస్.షర్మిల అర్హతను కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని, సిపిఎం పార్టీ సమర్థిస్తోందని, ఈ నిర్ణయాన్ని ఎవరు ప్రశ్నించలేరని, కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా అర్హురాలుగా గుర్తించి వై.ఎస్.షర్మిలమ్మను పిసిసి రాష్ట్ర అధ్యక్షురాలుగా, కడప పార్లమెంటు సభ్యురాలుగా ప్రకటించిందని, ఇది కడప జిల్లా ప్రజలకు ఉపయోగకరమైన నిర్ణయమేనన్నారు. కడప జిల్లాకు కాంగ్రెస్ పార్టీ అఖిలభారత చీఫ్ రాహుల్ గాంధీ రావడం ఇక్కడి జిల్లా ప్రజల సమస్యలు తెలుసుకోవటానికి, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేయడానికి అవకాశంగా సిపిఎం భావిస్తుందని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి నిధులు, కడపలో భారీ ఉక్కు పరిశ్రమ కేంద్ర ప్రభుత్వ "సేల్" ఆధ్వర్యంలో నిర్మాణానికి "ఇండియా వేదిక" కేంద్రలో అధికారంలోకి రాగానే కృషి చేయాలని, కడప జిల్లా ప్రజల పక్షాన సిపిఎం, కాంగ్రెస్ పార్టీని కోరుతోందని తెలిపారు. రాయలసీమ ప్రాంతం దేశంలోనే తీవ్రమైన కరువు పీడిత ప్రాంతమని, ఇక్కడి ప్రజల త్రాగునీటి, సాగునీటి అవసరాలకున్న ఏకైక అవకాశం కృష్ణ, తుంగభద్ర నదుల నీటి సౌకర్యం ఒక్కటే ఉందన్నారు. ఈ నదుల నీటి వనరులు స్థిరీకరించి ఈ ప్రాంత పోలాలకు మళ్లించాలని కోరారు. తెలుగుగంగలో అంతర్భాగమైన బ్రహ్మ సాగర్ రిజర్వాయర్ పూర్తి చేయి నాలుగు దశాబ్దాలు గడిచిపోయిన, ఇప్పటికీ పంట కాలువలు, పిల్ల కాలువలు పూర్తి కాలేదని, ప్రధాన ఆనకట్ట నెర్రలు చీలుతోందని, కాంక్రీట్ కట్ట నిర్మాణానికి నిధులు విడుదల చేయడం లేదని గుర్తు చేశారు. గాలేరు నగరి అంతర్భాగమైన రిజర్వాయర్లు పూర్తికి నిధులు కేటాయించాలని, కే.సీ.కెనాల్ చివర ఆయికట్టు వరకు సాగునీరు అందించేందుకు కాలువల ఆధునీ కరణలు పూర్తి చేసేందుకు నిధులు అవసరమన్నారు. రాజోలు శంకుస్థాపనకే పరిమితమైందని గుర్తు చేశారు. వెలుగొండ కింద బద్వేలు ప్రాంతంలోని కలసపాడు, కాశీనాయన, పోరుమామిళ్ల ప్రాంతానికి నీరు అందించాలన్నారు. కడప జిల్లాలో మూతపడిన చెన్నూరు షుగర్ పరిశ్రమను తెరిపించాలని, పొద్దుటూరు, పోరుమామిళ్లలో ప్రభుత్వ పాల కేంద్రాల పునర్మానం చేయాలని, కడప–బెంగళూరు రైల్వే లైన్ నిదుల కొరతతో అసంపూర్తిగా ఉందని పూర్తి చేయాలని కోరారు.కొప్పర్తి ఇండస్ట్రియల్ ఏరియా, కడప ఇండస్ట్రియల్ ఏరియా అభివృద్ధికి కృషి చేయాలని యువతకు ఉపాధి కల్పించాలన్నారు, కడప నగరానికి శాశ్విత మంచినీటి సౌకర్యం సోమశిల బ్యాక్ వాటర్ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేయడం ద్వారా కల్పించాలని కోరారు. కడప జిల్లాలో కలెక్టర్ల ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వ స్థలాలను, ప్రైవేటు వ్యక్తుల అనుభవంలో ఉన్న పేదల భూములను, కబ్జాలు చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారాలు స్థానిక మండల స్థాయిలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అరాచకాలు సృష్టిస్తున్నారని పత్రికల్లో వస్తున్న వార్తలు చూసి జిల్లాలోని ప్రజలు డబ్బేలెత్తుతున్నారన్నారు ఈ భూకబ్జా కోర్లపై ల్యాండ్ గ్రాఫింగ్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. కడప జిల్లా మతసామరస్యానికి మొదటినుంచి చిహ్నంగా ఖ్యాతి గడించిందన్నారు. మతోన్మాద బిజెపి తో ప్రత్యక్షంగా టిడిపి, జనసేన, పరోక్షంగా వైసిపి అంట కాగాయని, ఈ పార్టీలకు ఎవరికి ఓటు వేసినా, రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపికి ఓటు వేసినట్లేనని వారందరినీ ఓడించి, కాంగ్రెస్, వామపక్ష పార్టీల అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికలు ముగిసే వరకు 144 సెక్షన్

### జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్

**కామారెడ్డి, మే 11 (నిఘా న్యూస్):** లోక సభ ఎన్నికల ప్రచారానికి సంబంధించి శనివారం సాయంత్రం 6గంటల నుండి నిషేధం అమలులోకి వచ్చిందని, ఎన్నికలు ముగిసే వరకు జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ చెప్పారు. ఎస్పీ సింధు శర్మ, ట్రైనీ ఎస్పీ కాజల్ లతో కలిసి 48 గంటల నిశ్శబ్ద కాలంలో చేయవలసిన, చేయకూడని అంశాలపై ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో పలు అంశాలను ప్రస్తావించారు. ఎన్నికలు ముగిసే వరకు ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించడం నిషేధమని, ఐదుగురికి మించి ఒకే చోట గుమికూడరాదన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ దృష్ట్యా జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా జిల్లాలో ఉండకూడదని స్పష్టం చేశారు. డబ్బు, మద్యం, విలువైన బహుమతులతో ఓటర్లను ప్రభావితం చేయడం సెక్షన్ 171 ప్రకారం నేరమని, వాటి నిరోధానికి ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలతో విస్తృత తనిఖీలు చేపట్టామని అన్నారు. ఏదేని తమ దృష్టికి వస్తే సి-విజిల్ ద్వారా, లేదా 1950 ద్వారా సమాచారమందించాలని కోరారు. పోలింగ్ నాడు 100 మీటర్ల ఆవల తెల్ల కాగితంపై ఓటరు స్లిప్పులు అందించాలని, పోలింగ్ కేంద్రానికి మొబైల్ ఫోన్ అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 చట్టం లోని 126 సెక్షన్ ప్రకారం పుట్టిన రోజు, తదితర ఉత్సవ కార్యక్రమాల్లో ఎటువంటి ప్రచార కార్యక్రమాలు చేపట్టరాదని, అదేవిధంగా సెక్షన్ 126(1)(బి) ఆర్ పి యాక్ట్ 1951 ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా లో రాజకీయ ప్రకటనలు వేయడం, ప్రసారం చేయడం శిక్షర్హమని అన్నారు. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ఎన్నికలు



ముగిసే వరకు జిల్లాలో మద్యం షాపులను మూసివేయించి, డ్రై డేగా ప్రకటించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ ఉదయం 7 నుండి సాయంత్రం 6 బీగంటల వరకు కొనసాగుతుందని, 2 బ్యాలెట్ యూనిట్లు ఉంటాయని, అందులు అభ్యర్థి ఫోటో, పేరు, గుర్తు ఉంటాయని గమనించి ఓటు వేయాలని, వివిప్యాట్ ద్వారా ఓటు వేసినట్లు బీపీ శబ్దం వస్తుందని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో షామియానా, మంచినీరు, తదితర మౌవులిక సదుపాయాలూ కల్పించామని, వృద్దులు, దివ్యంగులకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వాహన సౌకర్యం కల్పిస్తున్నామని, 12 రకాల గుర్తింపు కార్డులో ఏదో ఒకటి తేవాలని సూచించారు. ఈవీఎం , వివిప్యాట్ లలో ఎటువంటి సందేహం అవసరం లేదని, ఉదయం 5.30 గంటలకు రాజకీయా పార్టల ప్రతినిధుల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి సరిగ్గా ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభిస్తామని అన్నారు. ఈవీఎం ల సాంకేతిక సమస్య తలెత్తిన వెంటనే సమీపంలోని సెక్టోరల్ అధికారులు రీప్లేస్ చేసేతారని అన్నారు. గత శాసన సభ ఎన్నికలలో 80 శాతం పోలింగ్ నమోదు కాగా ఈసారి వంద శాతం అయ్యేలా చూడాలన్నారు. అసత్య వార్తలు ఎన్నికల సరళిని ప్రభావితం చేసే అవకాశమున్నందున మీడియా ఒకటికి రెండు మార్లు అట్టి వార్తను రూడి చేసుకోవాలని కోరారు. ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, జర్నలిస్ట్ కండక్ట్ నార్మ్స్ 2022, యెన్.బి.ఎస్.ఏ. జారీచేసిన మార్గదర్శకాలను, వాలంటరీ కోడ్ ఆఫ్ ఎథిక్స్ ననుసరించి మీడియా తమ వార్తలను ప్రసారం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ సైలెన్స్ పీరియడ్ లో ఇతర నియోజక వర్గ ప్రజలు ఎవరు ఉండరాదని, హోటల్స్, లాడ్జింగ్ లు తదితర వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేస్తామని అన్నారు. సైలెన్స్ పీరియడ్ లో 144 సెక్షన్ అమలులోకి వచ్చిందని, 5 గురు కంటే ఎక్కువ గుమికూడరాదని అన్నారు. మద్యం రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టమని, మీ దృష్టికి వస్తే సి-విజిల్ ద్వారా తెలపాలని కోరారు. అసత్య వార్తలు ప్రసారం చేస్తే ఐపీసీ, ఐపి, ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం చర్యలు యూనెట్టాయని హెచ్చరించారు. ఓటర్లను వాహనాలు చేరవేయడం, పోలింగ్ కేంద్రాలకు మొబైల్ తీసుకురావడం నిషిద్ధమని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు కోటి 91 లక్షల నగదుతో పాటు 6,790 లీటర్ల మద్యం పట్టుకొని కేసులు నమోదు చేశామని అన్నారు. గత శాసనసభలో రౌడీషీటర్లతో పటు కొత్తగా 583 మందిని బైండ్ ఓవర్ చేశామని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు కేంద్ర బలగాలను వినియోగిస్తున్నామని ఎస్పీ చెప్పారు. లోక సభ ఎన్నికాలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా నిర్వహించుటకు అందరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



## ఒకప్పటి ఆఫీస్ బాయ్...
## నేడు కోట్లకు పడగెత్తారు

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆస్తులపై విచారణ జరిపించాలి**

**టీపీసీసీ కార్యదర్శి అజయ్ కుమార్,దేవి రెడ్డి విజితా రెడ్డి**

**బాగ్అంబర్‌పేట్, మే 11(నిఘా న్యూస్):** నీతి, నిజాయితీగా పనిచేశానని చెబుతున్నా సికింద్రాబాద్ బిజెపి అభ్యర్థి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వందల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయని అంబర్ పేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు దేవి రెడ్డి విజితా రెడ్డి ప్రశ్నించారు. శనివారం బాగ్ అంబర్ పేట్ బతుకమ్మ కుంటలోని హొటల్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి అజయ్ కుమార్‌తో కలిసి ఆమె మీడియాతో మాట్లాడారు. బిజెపి కార్యాలయంలో ఆఫీస్ బాయ్ గా జీవితాన్ని ప్రారంభించిన కిషన్ రెడ్డి ఇన్ని కోట్ల ఆస్తులను ఎలా సంపాదించారని ఆమె ప్రశ్నించారు. మూడు పర్యాయాలు అంబర్ పేట ఎమ్మెల్యేగా, ఒక పర్యాయం ఎంపీగా కేంద్ర మంత్రిగా పనిచేసిన ఆయన అవినీతికి పాల్పడకుండా నిజాయితీగా వందలాది కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలన్నారు. ఎన్నికల సంఘానికి కిషన్ రెడ్డి సమర్పించిన అఫిడవిట్ లో నామమాత్రపు ఆస్తులను మాత్రమే ఆయన చూపించారని, తనకు ఒక మారుతి 800 కారు మాత్రమే ఉందని ఆయన చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తన వద్ద డబ్బులు, ఆస్తులు లేవని చెబుతున్న కిషన్ రెడ్డి బంజారాహిల్స్‌లో 30కోట్లతో ఆధునాతన బహుళ అంతస్తుల భవనాన్ని ఎలా నిర్మిస్తున్నారని విజిత రెడ్డి ప్రశ్నించారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కిషన్ రెడ్డి ఆస్తులపై విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం, అంబర్ పేట అభివృద్ధిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చర్చకు రావాలని సవాల్ విసిరారు. ఎమ్మెల్యేగా, ఎంపీగా కేంద్ర మంత్రిగా కిషన్ రెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఒక పైసా ఖర్చు చేయలేదన్నారు. అభివృద్ధి చేశానంటూ పవర్ ప్రజెంటేషన్ చేసిన కిషన్ రెడ్డి అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు. 8 పర్యాయాలు ఎమ్మెల్యేగా, మంత్రిగా కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ప్రజలకు సేవ చేసి వారి మన్ననలు అందుకున్నారన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## డాబాపై నిద్రిస్తున్న.. మహిళ మెడలోని పుస్తేల తాడు లాక్కెళ్ళిన దుండగుడు



**శంషాబాద్, మే 11(నిఘా న్యూస్):** శంషాబాద్ లో రెచ్చిపోయిన గొలుసు దొంగ.మహిళ మెడలో నుండి పుస్తేల తాడును లాకెళ్ళిన సంఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ అనే మహిళ గత రాత్రి దాబాపై నిద్రిస్తున్న సమయంలో అదును చూసిన దుండగుడు అమె మెడలో ఉన్న నాలుగు తులాల బంగారం పుస్తెల తాడును తెంపుకెళ్ళాడు.అలాగే తన కీ ప్యాడ్ ఫోన్ ను కూడ ఎత్తుకెళ్లాడు. నిందితుని పట్టుకునేందుకు ప్రయత్నించే లోపు అక్కడి నుండి పరారయ్యాడు. భాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుని కోసం గాలిస్తున్నారు.

## కీసరలో భారీగా నగదు స్వాధీనం



**కీసర, మే 11 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పరిధి కీసరలో శనివారం భారీగా నోట్ల కట్టలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కీసరలో ప్రధాన మార్గంలో పోలీసులు తనిఖీలు చేస్తుండగా ఓ బైకును ఆపి బ్యాగును చెక్ చేశారు. ఆ బైక్ లో రూ.18.30 లక్షల నగదు పట్టుబడగా వాటికి సంబంధించిన ఎలాంటి ధ్రువ పత్రాలు లేక పోవడంతో ఆ నగదును సీజ్ చేయడం జరిగింది. ఈ నగదు తరలిస్తున్న సాయికుమార్, కార్తీక్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చేసిందేమీ లేకనే..
# బిజెపి రామ జపం



- బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను జీరోకు పరిమితం చేస్తాం
- కాంగ్రెస్ అధికారంలోకి రావడం దేశానికి అవసరం
- రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ఇవే చివరి గడియలు
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని

**కొత్తగూడెం, మే 11(నిఘా న్యూస్):** రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను సున్నా స్థానాలకు పరిమితం చేస్తామని, ఈ పార్టీలను ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా కొత్తగూడెంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అయన మాట్లాడారు. చీకటి మిత్రులైన బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు వారి పదేళ్ల పాలనలో దేశానికి, రాష్ట్రానికి చేసిందేమీ లేదని, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని సాగనంపింది ప్రజలు బిజెపిని కూడా గద్దెదింపేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేయడం, ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకురావడం, కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెట్టడం మినహా దేశ ప్రజలకు బిజెపి చేసింది శూన్యమని విమర్శించారు. దేశానికి, దేశ ప్రజలకు పదేళ్లపాలనలో చేసింది, చెప్పుకునేది లేకనే రామజపం వల్లిస్తోందని, అనాదిగా దేశ ప్రజలకు రాముడిపై ఉన్న భక్తికి కొదువలేదని అన్నారు. కుల, మత రాజకీయాలకు కాలం చెల్లిందని, ప్రజాస్వామ్య, లౌకిక పాలనను ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. దేశంలో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి పాలనను ప్రజలు కోరుకుంటున్నారని, ఇండియా కూటమి పాలన ప్రస్తుత పరిస్థితిలో దేశానికి అవసరమన్నారు. ఖమ్మం పార్లమెంటు స్థానం నుంచి మిత్రపక్షాల మద్దతుతో పోటీ చేస్తున్న రామసహాయం రఘురాం రెడ్డి గెలుపు తథ్యమని, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రెండో స్థానం కోసం పోటీ పడుతున్న పరిస్థితులు నెలకొన్నా యన్నారు.

బిఆర్ఎస్ పార్టీకి ఇవి చివరి గడియలని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులను వెతుక్కునే పరిస్థితి ఈ పార్టీదని, రాష్ట్రంలో పాగా వేసేందుకు బిజెపి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకొని తీరతామని అన్నారు. రఘురాం రెడ్డి గెలుపుకోసం అహర్నిశలు శ్రమించిన మిత్రపక్షాల నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, టిపిసిసి సభ్యులు నాగ సీతారాములు, జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ మీడియా సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో నాయకులు చంద్రగిరి శ్రీనివాస రావు, అన్నవరపు సత్యనారాయణ, గెద్దాడు నగేష్, నేరెళ్ల రమేష్, లగడపాటి రమేష్ చాంద్, పల్లపోతు సాయి, రావి రాంబాబు, లిక్కి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వన సంపద దోపిడీకే...
# చత్తీస్గఢ్‌లో నరమేధం

- అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే యత్నం
- ఆపకుంటే ప్రతి ఘటన తప్పదు
- సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



**ఖమ్మం, మే 11(నిఘా న్యూస్):** ప్రకృతి సంపద కోసమే ఛత్తీస్ గఢ్ లో బిజెపి సర్కార్ నర మేధం సృష్టిస్తుందని అపారమైన ఖనిజ, అటవీ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే ప్రయత్నంలో భాగమే ప్రభుత్వ హత్యలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. ఛత్తీస్ గఢ్‌లో జరుగుతున్న నర మేధంపై భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మంజిల్లా పక్షాన శనివారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. దండకారుణ్యంలో అపారమైన ఖనిజ సంపద దాగి ఉందని ఆ సంపదను ఇప్పటికే కొన్ని కార్పొరేట్ శక్తులకు లీజుల పేరుతో దారాదత్తం చేశారని దానికి అడ్డుగా నిలుస్తున్న వారందరిని మావోయిస్టుల పేరుతో హతమారుస్తున్నారని ప్రసాద్. తెలిపారు. సైద్దాంతిక వైరుధ్యాలు ఉన్న మావోయిస్టు పార్టీ పంథా వేరైనా ప్రభుత్వం ఇలా నర మేధానికి పాల్పడడం సరైంది కాదన్నారు. చర్చలు జరిపే అవకాశం ఉన్నా బంధించి విచారణ జరిపే అవకాశం ఉన్నప్పటికీ అవేవి తమకు పట్టవన్నట్లుగా కనపడితే కాల్చివేత పద్ధతిని అమలు చేస్తున్నారని ప్రసాద్ తెలిపారు. బిజెపి ధోరణి ఇలాగే కొనసాగితే ప్రకృతి సంపదను కాపాడే వారి పైనా, ప్రజా హక్కుల కోసం పోరాడుతున్న వారిపైనా సామాజిక, రాజకీయ కార్యకర్తల పైనా ఇదే రీతి అవలంభిస్తారని ప్రసాద్ తెలిపారు. కార్పొరేట్ల కోసమే వేలాది మంది మిలటరిలను దించి ప్రాణాలను బలిగొంటున్నారని ఇందులో పార్టీ కార్యకర్తల కంటే అమాయక గిరిజన యువకులే ఎక్కువగా ఉన్నారని మహిళలను సైతం వదిలి పెట్టడం లేదని పోటు ప్రసాద్ తెలిపారు.ఛత్తీస్ గఢ్ లో జరుగుతున్న నరమేధంపై సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని పోలీస్ ఉన్నతాధికారులు, ముఖ్యమంత్రులే మృతుల గురించి ప్రకటనలు చేయడం పలు అనుమానాలకు తావిస్తుందని ప్రసాద్ తెలిపారు. నరమేధం ఆపివేయాలని దండకారుణ్యంలో ప్రకృతి సంపదకు సంబంధించిన అన్ని లీజులను రద్దు చేయాలని ఏడాది కాలంగా జరుగుతున్న పాశావిక ప్రభుత్వ హత్యాకాండపై విచారణ జరిపించాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని ప్రసాద్ తెలిపారు.

## చంద్రబాబు దర్శకత్వంలో రేవంత్ పాలన

**టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు**



**గంభీరావుపేట, మే 11 (నిఘా న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు పేర్కొన్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో కొండూరు రవీందర్ రావు విలేకరుల సమావేశం నిర్వహించారు. గత పది సంవత్సరాలలో కెసిఆర్, కేటీఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందిందో, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయిదు నెలల పాలనలో ఎంత అంధకారం లోకి వెళ్లిందో ప్రజలు ఆలోచించాలని కోరారు. కెసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ అభివృద్ధి చెందిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో గ్యాస్ సిలిండర్ గుదిబండగా మారిందని ధరలు ఆకాశాన్ని అంటాయని నిత్యావసర వస్తువులు సరుకులు పెరిగాయని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలు అన్ని అమలు కానీ హామీలేనని, ఆంధ్ర పాలకుడు చంద్రబాబు నాయుడు కనుసైగల్లో తెలంగాణ రేవంత్ రెడ్డి పాలన నడుస్తుందని తెలంగాణను ఆంధ్రాలో కలిపే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ పట్టణ అధ్యక్షుడు వెంకట యాదవ్ నాయకులు ఎడబోయిన రాజు ఎగదండి స్వామి చిట్టెంపల్లి స్వామి కరువారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకుంటున్న వ్యక్తిని కాపాడిన పోలీసులు

**ఫోన్ సిగ్నల్ ఆధారంగా**

**అడ్రస్ ట్రేస్ చేసి అడ్డుకున్న వైనం**

**సకాలంలో స్పందించిన జగద్గిరిగుట్ట పోలీసులు**




**కుత్బుల్లాపూర్, మే 11 (నిఘా న్యూస్):** జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధి అంజయ్య నగర్ లో నివాసముంటున్న సాయి కుమార్ వ్యక్తి గత కారణాలతో విసిగి చెంది ఆత్మహత్య చేసుకునెందుకు సిద్ధం అయ్యాడు. తను చని పోతున్నా అని అర్థరాత్రి ఏలూరులో ఉంటున్న తన బావ కు ఫోన్ చేసి జాగ్రత అంటూ ఫోన్ కట్ చేశాడు. వెంటనే తన బావ అయిన అనిల్ జగద్గిరి గుట్ట పోలీసులకు సమాచారం ఇవ్వగా ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా సాయి కుమార్ ను అడ్రెస్ ట్రేస్ చేసిన పోలీసులు హుటా హుటిన అక్కడికి చేరకుని ఆత్మ హత్య సిద్ధం అయ్యి ఉరి వేసు కుంటుండగా కాపాడి కౌన్సిలింగ్ నిర్వహించారు. అర్ధరాత్రి సమయంలో సకాలంలో స్పందించి సాయి కుమార్ ను రక్షించిన జగద్గిరిగుట్ట సీఐ క్రాంతి, మొబైల్ పోలీసులు గోపాల్ వినయ్ లకు సాయి కుటుంబ సభ్యులు అనిల్ కృతజ్ఞతలు తెలుపగా విధుల్లో చాకచక్యంగా వ్యవరించిన తమ సిబ్బందిని సీఐ క్రాంతి అభినందించారు.

## కేడీని గద్దె దించిన కాంగ్రెస్...

**రేపటి ఎన్నికల్లో మోడీని గద్దె దించుదాం**

**ఇంటింటి ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ నాయకురాలు కర్నే జ్యోతి**



**మోత్కూరు, మే 11 (నిఘా న్యూస్):** భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపునకు శనివారం మోత్కూరు మండలంలోని దాచారం గ్రామంలో 30,31 బూత్‌లో కాంగ్రెస్ నాయకురాలు కర్నే జ్యోతి ఆధ్వర్యంలో గడప గడపన ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో అందరం సంఘటిత శక్తిగా కదిలి కేడిని గద్దె దించినట్టుగానే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని గద్దె దించాలని, మే 13న జరిగే భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి 3వ నెంబర్ హస్తం గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు అండెం మంజులమ్మ మాజీ ఉప సర్పంచ్‌లు కప్పల లింగయ్య,మంగపండ్ల మల్లయ్య ధనమ్మ, నాయకులు సూరారం నవీన్,జినుకల మల్లయ్య,అండెం వెంకటరెడ్డి, కడమంచి ఫకీర్, సూరారం నర్సయ్య, పొట్టేపాక నర్సయ్య, తాటిపాముల మహేందర్, అండెం సతిరెడ్డి, గొలి నవీన్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు ప్రైవేటీకరణ ఆపివేస్తే... పోటీ నుండి తప్పుకుంటాను

**వైసిపి ఎంపీ అభ్యర్థి సంచలన ప్రకటన**



**విశాఖపట్నం, మే 11 (నిఘా న్యూస్):** వైసిపి మంత్రి బొత్స సత్యనారాయణ సతీమణి విశాఖ లోక్ సభ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ సంచలన ప్రకటన చేశారు. కేంద్రంలో ఎన్డీఏ కూటమి విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపితే పోటీ నుంచి తప్పుకుంటానని సవాలు విసిరారు. పోలింగ్ కి ఇంకా 48 గంటల సమయం ఉందని ఈ లోగా కూటమి తన సవాల్ ను స్వీకరించాలని డిమాండ్ చేశారు.

# డబ్బు, మద్యం పంపిణీకి రంగం సిద్ధం...?

**బస్తీ ఓటర్లపైనే అభ్యర్థుల ఆశలు**

**అంబర్ పేట, మే 11 (నిఘా న్యూస్):** సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న బస్తీ ఓటర్ల పైనే ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి. దీంతో ఆ ప్రాంత ఓటర్లను ఆకర్షించేందుకు డబ్బు, మద్యం,బహుమతులు పంపిణీకి రంగం సిద్ధం చేశారు. పోలింగ్ కు ఒక రోజు ముందు ఆదివారం బస్తీ ఓటర్లకు రాజకీయ పార్టీలు మద్యం, డబ్బు, బహుమతులను పంపిణీ చేసి ఆ ఓట్లను తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి.ఈ నియోజకవర్గంలోని కాలనీలు, అపార్ట్మెంట్, గేటెడ్ కమ్యూనిటీలు కంటే ఎక్కువ శాతం ఓటర్లు మురికివాడ బస్తీలలోనే (స్లామ్)ఉన్నారు. సాధారణంగా కాలనీలు, అపార్ట్మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలతో పోల్చితే బస్తీల నుంచే ఎక్కువ శాతం పోలింగ్ నమోదు అవుతుంది. అక్కడి ప్రజలు నిరక్షరాస్యులు అయినప్పటికీ అక్షరాస్యులను తలదన్ని భారీ సంఖ్యలో ఓటు వేసేందుకు ముందుకు వస్తుంటారు. క్లాస్ ఏరియాలోని పోలింగ్ బూత్ ల కంటే స్లామ్ ఏరియాలోని పోలింగ్ బూత్ ల్లోనే పోలింగ్ శాతం అధికంగా నమోదవుతుంది. ఈ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో దాదాపు మూడున్నర వేల వరకు బస్తీలు ఉన్నాయి. ప్రతిసారి ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు, ఓటముల్లో బస్తీ ఓటర్లే కీలకంగా మారుతుండడంతో కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ పార్టీలు ఆ దిశగా దృష్టి సారించాయి. గంపగుత్తగా పడే ఈ బస్తీ ఓట్లపై ఆయా పార్టీలు ఆశలు పెట్టుకొని అక్కడి ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇందులో భాగంగా ప్రచార కార్యక్రమాల్లోనూ బస్తీల నుంచే ఎక్కువ శాతం జనసమీకరణ చేసే బాధ్యతలను అభ్యర్థులు చోటామోటా నేతలకు అప్పగించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండటంతో అభ్యర్థులు బస్తీ ఓటర్లకు డబ్బుతో పాటు బహుమతులను అందించేందుకు సిద్ధమవుతున్నారు. మహిళ ఓటర్లకు చీరలు, కుంకుమ భరిణీలు, కుక్కర్లు లాంటి బహుమతులను, పురుష ఓటర్లకు నగదు, మద్యం పంపిణీ చేసేందుకు ఆయా పార్టీలు రంగం సిద్ధం చేశాయి. తద్వారా బస్తీ ఓటర్లను తమ వైపు ఆకర్షించేందుకు పార్టీలు పోటీపడుతున్నాయి. పోలింగ్ కు రెండు రోజుల ముందే ఈ పంపకాలు జరిగేలా ఆయా ప్రధాన పార్టీలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అదేవిధంగా ఈ నియోజకవర్గ పరిధిలో యువ ఓటర్లు, కొత్తగా ఓటర్లుగా నమోదైన వారు కూడా భారీ సంఖ్యలో ఉండటంతో వారిని ఆకట్టుకునేందుకు ప్రధాన పార్టీలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ బాధ్యతలను బస్తీల్లోని చోటా మోటా నాయకులకు ఆయా పార్టీలు అప్పగించాయి.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com